# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

12.10.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 113 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







# హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్




## 42శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం

పార్టీ నేతలు, మంత్రులతో చర్చించిన సీఎం

రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్



**బీసీ రిజర్వేషన్ల పై సుప్రీం కోర్టుకు వెళ్లాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు ను స్టడీ చేసిన ప్రభుత్వం.. సీనియర్ కౌన్సిల్‌తో సుప్రీంకోర్టులో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.**

**హైదరాబాద్, అక్టోబర్ 11:** బీసీ రిజర్వేషన్లపై జీవో 9పై హైకోర్టు స్టే ఇవ్వటంతో స్థానిక ఎన్నికలకు బ్రేక్ పడినట్లు అయింది. ఎన్నికల సంఘం కూడా నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై కసరత్తు చేస్తోంది. హైకోర్టు ఇచ్చిన స్టే సవాల్ చేస్తూ. సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమైంది. అభిషేక్ మను సింగ్వితో పాటు సిద్దార్థ దవే.. రిజర్వేషన్లపై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్‌లతో వాదనలు

మిగతా 2 లో

# కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

- మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ
- వరంగల్‌లో వేలు పెడుతున్న పొంగులేటి
- మండిపడ్డ కొండా సురేఖ దంపతులు



మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. 2

# తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

2

నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి

అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం





# నాలుగు రోజులు వర్షాలు

తేలికపాటి నుంచి మోస్తరు వాన ■ హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి 2

# నిర్మించిన మూడేళ్లకే కాళేశ్వరం కూలింది

- కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు
- ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం
- హరీష్ రావు అబద్దాల ప్రచారంమానుకోవాలి
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్

3



# నల్లమల పిల్లి రేవంత్ రెడ్డి



- కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా ఉలుకేదీ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెటకారం

3

# నాపై కేసులు ఎందుకు పెట్టారు?

- డీజీపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ

2



# 48 గంటలు టైమిస్తున్నా!



- మధుకర్ ఆత్మహత్య బాధ్యులను అరెస్ట్ చేయాల్సిందే
- వేధించిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాల్సిందే
- లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు
- కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిప్పులు

3



# 14న బీసీ కులాల బంద్

- కిషన్ రెడ్డి మద్దతు కోరిన కృష్ణయ్య

బీసీ రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా అక్టోబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహించనున్నట్లు ఆర్. కృష్ణయ్య ప్రకటించారు.



## అఫ్ఘాన్ మంత్రి మీడియా సమావేశం

# మహిళా జర్నలిస్టులకు అందని ఆహ్వానం

తమకు సంబంధం లేదని వెల్లడించిన కేంద్రం

అఫ్ఘానిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ముత్తకీ పా ల్గొన్న ప్రెస్‌మీట్‌కు మహిళా జర్నలి స్టులను అనుమతించకపోవడంపై వివాదం రేగుతోంది. ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. 4

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్‌టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోడీ

4



దేశం వికసిత్ భారత్ వైపు అడు గులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉ ండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే ప ప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదా యం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.



2

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# హైకోర్టు స్టేతో సుప్రీంలో సవాల్

మొదటి పేజీ తరువాయి

వినిపించాలని నిర్ణయించినట్లు సమాచారం. హైకోర్టు స్టే నేపథ్యంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింగ్వి తదితరులు జూమ్ మీటింగ్ లో మాట్లాడారు. హైకోర్టు స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్, జీవో 9 మీద స్టే ఇవ్వడంపై తదుపరి చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. జీవో 9 ని అమలు చేసేందుకు సుప్రీం కోర్ట్ తలుపు తట్టాలని నిర్ణయానికి వచ్చారు.ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ అన్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న లక్ష్యం గా మందుకెళ్తోంది. బీసీలకు రిజర్వేషన్లు విషయం తేల్చే వరకు స్థానిక ఎన్నికలకు వెళ్లబోమని ఇప్పటికే మంత్రులు చెప్పారు. మరో వైపు సుప్రీం తీర్పు ప్రకారం పాతపద్దతిలో అంటే.. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని హైకోర్టు తెలిపింది. జీవో 9 పై మాత్రమే స్టే ఇచ్చిందని..రిజర్వేషన్ల విషయంలో క్లారిటీ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి లేఖ రాసింది. మరోవైపు వచ్చే వారంలో క్యేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది. జీఓ 9, 41, 42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించి ఉండడాన్ని తప్పుబట్టింది. తదుపరి విచారణ డిసెంబర్ 3 కు వాయిదా వేసింది. వికాస్ కృష్ణా రావు గవాలి, రాహుల్ రమేష్ వాగ్ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు పరిగణలోకి తీసుకున్నది.



# బెంగాల్‌లో మరో దారుణం



**వైద్య విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ ■ నిందితుల కోసం పోలీసుల గాలింపు**

**కోల్‌కతా,అక్టోబర్ 11 :** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మరో గ్యాంగ్ రేప్ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. దుర్గాపూర్‌లోని ఒక ప్రైవేట్ మెడికల్ కాలేజీ సమీపంలో ఎంబీబీఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. సదరు విద్యార్థిని ఒడిశా రాష్ట్రం నుంచి వచ్చి పశ్చిమ బెంగాల్‌లో ఎంబీబీఎస్ చదువుతోంది. ఒడిషా రాష్ట్రం జలేశ్వర్ కు చెందిన యువతి శుక్రవారం రాత్రి పానీపురి తినేందుకు తన స్నేహితుడితో కలిసి కాలేజీ నుంచి రాత్రి 8:30 గంటల సమయంలో బయటకు వెళ్లింది. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో గమనించిన రాకాసిమూకలు దుర్మార్గానికి ఒడిగట్టారు. అమ్మాయితో ఉన్న అబ్బాయిని పక్కకు నెట్టేసి గట్టిగా కొట్టారు. ఆ అమ్మాయిని దుర్మార్గులు కాలేజీ వెనకాల ఉన్న అడవిలోకి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలి ఫోన్ లాక్కుని దూరంగా పడేసి అక్కడి నుంచి పారిపోయారు. విద్యార్థిని స్నేహితుడు జరిగిన విషయమంతా తన హాస్టల్ లోని విద్యార్థులకు చెప్పగా అందరు కలిసి బాధితురాలిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి పేరెంట్స్‌కు జరిగిన విషయం తెలియజేయగా.. ఒడిషాలోని జలేశ్వర్ నుంచి బయల్దేరి పశ్చిమ బెంగాల్ కు చేరుకున్నాయి. తమ కూతురికి జరిగిన ఘటనపై గుండెలవిశేలా రోదించారు. తక్షణమే ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కాలేజీలో సరైన భద్రతా చర్యలు లేవని యాజమాన్యంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మరోవైపు ఈ ఘటనపై దుర్గాపూర్ న్యూ టౌన్‌షిప్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. పశ్చిమ బెంగాల్ మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి షశి పంజా మాట్లాడుతూ.. విద్యార్థిని చికిత్స పొందుతోందని, వైద్యులు అప్రమత్తంగా ఉండి చికిత్స అందిస్తున్నారని చెప్పారు. యువతిపై సామూహిక అత్యాచారం చేయడం దారుణమని పేర్కొన్నారు. పోలీసుల విచారణపై తల్లిదండ్రులు నమ్మకంతో ఉన్నారన్నారు. ఇలాంటి నేరాలను రాజకీయం చేయవద్దని కోరారు. మరోవైపు కాలేజీ నుంచి రాష్ట్ర ఆరోగ్య శాఖ నివేదికను కోరింది. మహిళా జాతీయ కమిషన్ ఒక బృందం దుర్గాపూర్‌కు వెళ్లి బాధితురాలు, ఆమె తల్లిదండ్రులను కలవడం కోసం సిద్ధమవుతోంది.

# నాపై కేసులు ఎందుకు పెట్టారు?

**డీజీపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ**



**హైదరాబాద్,అక్టోబర్ 11:** హైదరాబాద్‌లో తన మీద పోలీసులు నమోదు చేసిన కేసుల వివరాలను గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బయటపెట్టారు. అక్రమ కేసులను నమోదు చేయడానికి గల కారణం ఏంటో చెప్పాలని రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు. మధ్య ప్రదేశ్‌లో జరిగిన ఓ హిందూ సభలో తాను మాట్లాడిన మాటలను పోలీసులు వక్రీకరించి కేసు నమోదు చేసారని ఫిర్యాదు చేశారు. హైరాదాబాద్ సిటీకి సంబంధం లేకుండా కేసు ఎలా పెడతారని లేఖలో ప్రశ్నించారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. రాజాసింగ్ ఫిర్యాదుపై రాష్ట్ర పోలీసులు తీసుకునే యాక్షన్‌పై ఉత్కంఠ నెలకొంది. రాజాసింగ్‌పై నమోదైన పోలీస్ స్టేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్, కాలా పత్తర్, నాంపల్లి, శాలిబండ, సంతోష్ నగర్, భవానీ నగర్, కామాటిపుర, హబీబ్ నగర్, అంబర్‌పేట్, బోరబొండ, హుస్సేనీ ఆలం, మాదన్నపేట, గోల్కొండ, ఫలక్‌నుమా, అత్తాపూర్, కుల్సుంపుర, పహాడీ షరీఫ్, నాంపల్లి, గుడి మల్కాపూర్, బేగంపేట, తలాబ్ కట్ట, బేగం బజార్, చంద్రాయణగుట్ట, మదనపేట పోలీస్ స్టేషన్ 2వ ఫిర్యాదు, బస్వకళ్యాణ్ కర్ణాటక పోలీస్ స్టేషన్, మలక్‌పేట, తాండూర్, బీదర్ కర్ణాటక, ముషీరాబాద్, బంజారాహిల్స్, బహదూర్‌పుర.. ఇలా మొత్తం 31 పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు.

# గాంధీపై అనుచిత వ్యాఖ్యలు

**నటుడు శ్రీకాంత్‌పై ఎమ్మెల్సీ ఫిర్యాదు**



**హైదరాబాద్, అక్టోబరు 11 :** జాతిపిత మహాత్మాగాంధీపై సినీ నటుడు శ్రీకాంత్ భరత్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో శ్రీకాంత్ భరత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ శనివారం బషీర్ బాగ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీకాంత్ భరత్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాక్ స్వాతంత్రం పేరిట హద్దులు మీరి కొంతమంది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శ్రీకాంత్ భరత్ వ్యాఖ్యలపై సినీ ఇండస్ట్రీ పెద్దలు స్పందించాలని కోరారు. త్వరలో మా అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచుని కలిసి శ్రీకాంత్ భరత్ సభ్యత్వం రద్దు చేయాలని కోరుతామని పేర్కొన్నారు.

# గంజాయి ధ్వంసంతో తండావాసులు దాడి



**సంగారెడ్డి, అక్టోబరు 11:** సంగారెడ్డి జిల్లాలోని చల్లగిద్దా తండాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గంజాయి మొక్కలను ధ్వంసం చేశారని పోలీసులపై తండా వాసులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. చల్లగిద్దా తండాలో గంజాయి సాగు చేస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో పోలీసులు ఇవాళ ఉదయం తండాకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పత్తి చేనులో గంజాయి మొక్కలు కనిపించగా, వాటిని పోలీసులు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై తండా వాసులు దాడికి దిగారు. రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. అంతటితో ఆగకుండా పోలీసుల సెల్‌ఫోన్లను తండా వాసులు లాక్కున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న నారాయణఖేడ్ డీఎస్పీ పోలీసు బలగాలతో చల్లగిద్దా తండాకు చేరుకున్నారు.

# తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

**నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి**

**అధికారులతో సమీక్షలో సీఎం ఆదేశం**



**హైదరాబాద్, అక్టోబర్ 11:** టీ స్క్వేర్ నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. టీస్క్వేర్‌లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్‌లెట్లు ఉండాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీ÷బైర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔ÷-లటెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయడంతోపాటుగా వి హబ్ 24 గంటలపాటు పని చేయాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీల్లో భవనాలను పరిశీలించాలని ఆదేశించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.

# మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

**మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ ● వరంగల్‌లో వేలు పెడుతున్న పొంగులేటి**

**వరంగల్, అక్టోబర్ 11:** మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి ఫోన్ చేసిన కొండా మురళి ఆయనకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు ఇప్పించుకుంటున్నారని తెలిపారు. ఆయన వల్ల జిల్లాలో తాము ఇబ్బంది పడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలను ఖర్గేకి వివరించారు. పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కొండా దంపతులు పేర్కొన్నారు. కాగా, ఇటీవల మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారు. మేడారం టెండర్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పొంగులేటి సొంత కంపెనీకి పనులు ఇప్పించుకున్నారని అందులో ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటు మీనాక్షి నటరాజన్‌కు సైతం కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

## ఐపీఎస్ అధికారి ఆత్మహత్యపై

# సీఎం దిగ్భ్రాంతి

**దురహంకారానికి నిదర్శనమన్న రేవంత్**

**హైదరాబాద్, అక్టోబరు 11:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హర్యానా కేడర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై పూరన్ సింగ్ ఆత్మహత్య చేసుకోవడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా జరిగిన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కులం కారణంగా బలవంతంగా ఆత్మహత్య చేసుకున్న ఘటనకు ఈ ఐపీఎస్ అధికారి మృతి ఒక ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. అడిషనల్ డీజీపీ స్థాయి అధికారిని కులం పేరుతో వేధించడం చూస్తే.. సామాన్య ప్రజల దయనీయ జీవన పరిస్థితులను అర్థం చేసుకో వచ్చునన్నారు. ఇలాంటి అసహనకర సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర ఆందోళనకరమని విచారం వ్యక్తం చేశారు. అణచివేతకు గురైన వర్గాల పట్ల చూపిస్తున్న ద్వేషం.. సమాజాన్ని విషపూరితం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా అవమానకర సంఘటనల వల్ల రాజ్యాంగం, సమానత్వంతోపాటు న్యాయంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందన్నారు. అణగారిన వర్గాలపై ఈ తరహా దాడులను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలంటూ ఈ సందర్భంగా ప్రజలకు సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఇది ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఘటనపై దేశంతోపాటు ప్రజలంతా ఆలోచించాలన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# నాలుగు రోజులు వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**



**హైదరాబాద్, అక్టోబరు 11:** తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# 14న బీసీ కులాల బంద్

**హైదరాబాద్, అక్టోబరు 11:** బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
12 అక్టోబర్ 2025
కరీంనగర్


# కాళేశ్వరం కడితే.. మూడేళ్లకే కూలింది

- కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు
- ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం
- హరీష్ రావు అబద్దాల ప్రచారంమానుకోవాలి
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్



**హనుమకొండ, అక్టోబర్ 11:** తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పుడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మడిహెట్టి వద్ద ట్టటెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవా లంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు. గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటే అది భారత రాష్ట్ర సమితి పాలనలోనే. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ ప్రభుత్వం తీసుకోవచ్చని, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని సంతకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే. మన నీటి హక్కులు కాపాడే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నాం. నీటి వాటాల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని గతంలో అనేక సార్లు చెప్పాం. కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపును కూడా వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని మేం వాదనలు వినిపిస్తున్నాం. పదేళ్లలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించింది. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు. అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెలే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్ధాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

# నల్లమల పిల్లి రేవంత్ రెడ్డి

## కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా ఉలుకేదీ

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెటకారం



**హైదరాబాద్, అక్టోబర్ 11:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి అని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కింది నుంచి గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, మన బ్రతుకు ఏం కావాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మొన్న మల్లికార్జున ఖర్గేను పరామర్శించడానికి కర్ణాటకకు వెళ్లినప్పుడు, ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు గురించి సిద్ధరామయ్య, శివకుమార్ దగ్గర మాట్లాడుతాడను కున్నా. వాళ్ళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అయినా రేవంత్ రెడ్డి మాట్లాడలేదు. ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుద్దని కనీసం బుద్ధి రేవంత్ రెడ్డికి లేదు. రాహుల్ గాంధీతో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఫోన్ కూడా చేపించలేకపోతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఢిల్లీకి బ్యాగులు మోయడం ఒక్కటే పని కాదు.. తెలంగాణ బాగోగుల గురించి కూడా పట్టించుకో అని హరీష్ రావు సూచించారు. ఏపీ 463 టీఎంసీల నీళ్లు మళ్లిస్తే నేను మీద 112 టీఎంసీలు ఆపుకుంటా అని కర్ణాటక అంటుంది.. నేను 74 టీఎంసీలు ఆపుకుంటా అని మహారాష్ట్ర అంటుంది. 112 టీఎంసీలు కర్ణాటక, 74 టీఎంసీలు మహారాష్ట్ర ఆపితే మన పరిస్థితి ఏంది. మాట్లాడితే నల్లమల బిడ్డ అంటాడు.. ఆ నల్లమలను అనుకొని పారే కృష్ణా నదిలో ఆ మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరిగితే ఎందుకు మాట్లాడటం లేదు. నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా.. ఎందుకు మాట్లాడటం లేదు. పులి అయితే మాట్లాడేవాడివి.. పిల్లివి, ఎలుకవు కాబట్టి మాట్లాడటం లేదు అని హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు.

# 48 గంటలు టైమిస్తున్నా!

- మధుకర్ ఆత్మహత్యకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేయాల్సిందే
- వేధించిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాల్సిందే
- లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు
- కాంగ్రెస్ సర్కార్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిప్పులు



**హైదరాబాద్, అక్టోబర్11 :** "48 గంటలు టైమిస్తున్నా. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని వేమునపల్లి బీజేపీ అధ్యక్షులు మధుకర్ చావుకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపాలి. కారకులైన పోలీసులను సస్పెండ్ చేయాలి. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలుంటాయి. హైదరాబాద్ తోపాటు రామగుండం కమిషనరేట్ ను బీజేపీ కార్యకర్తలతో కలిసి ముట్టడిస్తాం. కార్యకర్తలే బాధ్యులకు తగిన గుణపాఠం చెబుతారు. అంతదాకా తెచ్చుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా" అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి డెడ్ లైన్ విధించారు. యాట మధుకర్ ది ఆత్మహత్య కాదని, కాంగ్రెస్ ప్రేరేపిత హత్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల అరాచకాలు, దౌర్జన్యాలతోపాటు పోలీసుల వేధింపులు తాళలేకే మధుకర్ ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అరాచకాలపై పోరాడి ఓడిస్తే... అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అంతకు మించి అరాచకాలు, దౌర్జన్యాలు చేస్తోందన్నారు. శనివారం సాయంత్రం బెల్లంపల్లి నియోజకవర్గంలోని వేమనపల్లి మండలం నీల్వాయికి విచ్చేసిన బండి సంజయ్ యాట మధుకర్ నివాసానికి వెళ్లారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మధుకర్ ఆత్మహత్యకు కారణాలపై ఆరా తీశారు. కాంగ్రెస్ నేతల వేధింపులు, ఇంటి పై దాడి చేసి దౌర్జన్యం చేయడమే కాకుండా మధుకర్ పైనే అత్యాచార యత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి తీవ్రంగా వేధించారని కుటుంబ సభ్యులు వాపోయారు. పోలీసుల వేధింపులు, కాంగ్రెస్ గూండాలు దౌర్జన్యాలు భరించలేకే మధుకర్ ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు రోదిస్తూ చెప్పారు. మధుకర్ తీవ్ర పేదరికంలో కొట్టు మిట్టాడుతున్నారని, సొంత ఇల్లు కూడా లేదని చెబుతూ తలుపులు కూడా లేని ఇంటిని చూపించారు. మధుకర్ కుటుంబ పరిస్థితిని కళ్లారా చూసిన బండి సంజయ్ తీవ్రంగా చలించిపోయారు. వెంటనే ఆ కుటుంబానికి తక్షణ సాయంగా రూ.లక్ష అందజేశారు. మధుకర్ కుటుంబానికి బీజేపీ పూర్తి అండగా ఉంటుందని, ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపైన, పోలీసుల తీరుపైనా తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. మధుకర్ ది ఆత్మహత్య కాదు. దుర్గామాత ఉత్సవాల్లో కొంతమంది ఫాల్తుగాళ్లు తప్పతాగి ఇండ్లు కదిలిపోయేలా డీజే సౌండ్ పెట్టి ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే ప్రశ్నించిన మధుకర్ ఇంటిపై దాడి చేసి కొట్టారన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసులు వాళ్లకే వత్తాసు పలుకుతూ మధుకర్ ను వేధింపులకు గురిచేయడంవల్లే తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులతోపాటు చుట్టుపక్కల ప్రజలంతా చెబుతున్నారన్నారు. గతంలో బీఆర్ఎస్ ఇట్లనే చేస్తే వాళ్ల అరాచకాలపై పోరాడి జైలుకు పోయింది బీజేపీ కార్యకర్తలేనని, కాంగ్రెస్ ఏనాడూ ఒక్క పోరాటం కూడా చేయలేదని, కానీ, ప్రజలు ఆ పార్టీకి ఓటేసి గెలిపిస్తే.. బీఆర్ఎస్ ను మించి అరాచకాలు, దౌర్జన్యాలు చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఉంటే కేంద్రంలో బీజేపీ అధికారంలోఉందనే విషయాన్ని మర్చిపోవద్దని, రాష్ట్రంలోనూ రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, ఈసారి అట్లాంటి వాళ్లందరికీ చుక్కలు చూపిస్తామని, గూండాగిరీ చేసే వాళ్లను యూపీ తరహాలో శిక్షిస్తామని హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్ కోసం బీఆర్ఎస్ వార్ రూమ్

## పార్టీ నేతలతో కేటీఆర్ టెలి కాన్ఫరెన్స్



**హైదరాబాద్, అక్టోబర్ 11:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ప్రతిపక్ష బీఆర్ఎస్ సీరియస్‌గా దృష్టి సారించింది. ఇందులో భాగంగా శనివారం ఉప ఎన్నిక ఇంఛార్జ్‌లతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ టెలీ కాన్ఫిరెన్స్ నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంపై ఇంచార్జ్‌లకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. మరోవైపు బై ఎలక్షన్ కోసం వార్ రూం ఏర్పాటు చేస్తోంది బీఆర్ఎస్. వార్ నుంచే ఉప ఎన్నిక కార్యకలాపాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఉప ఎన్నిక ప్రచారం, సభలు, ర్యాలీలకు బీఆర్ఎస్ ప్లాన్‌ను సిద్ధం చేస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ర్యాలీలు నిర్వహించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ముందుకు వెళ్తోంది. కాగా.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్‌లో మరోసారి గులాబీ పార్టీ జెండా ఎగువేయాలనే లక్ష్యంతో ఉంది బీఆర్ఎస్. అందులో భాగంగానే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పేరును ప్రకటించింది ఆ పార్టీ. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు పెద్ద సవాల్ అనే చెప్పుకోవాలి. ఇప్పటికే ప్రచారాన్ని కూడా నిర్వహిస్తోంది. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తోంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో బీఆర్ఎస్ ఉంది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరుగనుంది. నవంబర్ 14న కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈనెల (అక్టోబర్) 13న నోటిఫికేషన్ విడుదల కానుండగా.. అక్టోబర్ 21 నామినేషన్ దాఖలుకు చివరి తేదీ. అలాగే ఈనెల 22న నామినేషన్ల పరిశీలన జరుగనుంది.

# బహిర్భూమికి వెళ్లి బావిలో పడ్డ చిన్నారుల మృతి

**మహబుబాబాద్, అక్టోబరు 11:** జిల్లాలోని కొత్తగూడ మండలం ఎంచగూడెంలో విషాదం చోటుచేసుకుంది. దసరా పండుగ కోసమని ఇటీవలే ఎంచగూడెం గ్రామానికి ఇటికాల నర్సయ్య, స్వాతి దంపతుల కుమారుడు రితిక్, నర్సయ్య సోదరి అనిత, శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్ అమ్మమ్మ ఇంటికి వచ్చారు. అయితే వీరి బంధువు ఒకరు చనిపోవడంతో.. కుటుంబ సభ్యులందరూ వేరే గ్రామానికి వెళ్లారు. ఇంటి వద్ద ఉన్న రితిక్, జతిన్ కలిసి.. గ్రామ శివార్లలో ఉన్న వ్యవసాయ బావి వద్దకు బహిర్భుమికి వెళ్లారు. ఇద్దరు కూడా ప్రమాదవశాత్తు బావిలో పడి ప్రాణాలు కోల్పోయారు. బావిలో తేలియాడుతున్న పిల్లలను చూసి స్థానికులు అప్రమత్తమయ్యారు. పోలీసులకు సమాచారం అందించారు. కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ తన బృందంతో ఘటనాస్థలానికి చేరుకుని రితిక్, జతిన్ మృతదేహాలను బావిలో నుంచి బయటకు తీశారు. ఇద్దరు పిల్లలు చనిపోవడంతో వారి తల్లిదండ్రులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# రిజర్వేషన్లపై సుప్రీంను ఆశ్రయించండి

## ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందన్న కవిత



**హైదరాబాద్,అక్టోబర్ 11:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవో, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును రేవంత్ సర్కార్ ఆశ్రయించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యిందని.. ఇకనైనా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె స్పందించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లతోపాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం తెలిపి 6 నెలలు గడిచిందని గుర్తు చేశారు. ఈ రెండు బిల్లులు రాష్ట్రపతి వద్దకు చేరినా ఆమోదం పొందలేదని తెలిపారు. ఈ బిల్లుల చట్టబద్ధత కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిన్న ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి వద్ద, చట్ట సవరణ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండగానే రేవంత్ సర్కార్ తెచ్చిన జీవో నం.9పై హైకోర్టు స్టే విధించిందని పేర్కొన్నారు. ఈరోజు ఉదయం 8.30 గంటల ప్రాంతంలో హైకోర్టు ఉత్తర్వుల కాపీ అందిందని చెప్పారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బిల్లులను ఆరు నెలలుగా కోల్డ్ స్టోరేజీలో పెట్టిన కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతిపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటం చేయాలని పేర్కొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్

## సిఎం రేవంత్‌కు చిన్నారెడ్డి లేఖ

హైదరాబాద్,అక్టోబరు11: ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మన్ జి.చిన్నారెడ్డి కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తూ ఓ లేఖ రాశారు. రాష్ట్రంలో వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే, వారిని ప్రైవేటు ఏజెన్సీలు నియమించడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ప్రైవేటు రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వడం లేదు. సుమారు 20శాతం వరకు వేతనాల్లో కోత విధించడంతో పాటు.. జీతాలు కూడా ఆలస్యంగా ఇస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఇటీవల కేబినెట్ తీర్మానం చేసింది. తెలంగాణలో కూడా అదే తరహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో చిన్నారెడ్డి వివరించారు. దంఈఓత నిరుద్యోగులకు ఊరట దక్కుతుందని అన్నారు. అలాగే అవసరమున్నచోట ప్రభుత్వమే రిక్రూట్ చేసుకోవచ్చన్నారు.

సంపాదకీయం



# చేపలను మింగుతున్న కాలుష్యం!

పరిశ్రమల కాలుష్యం నదులను, చెరువులను, చివరకు సముద్రాన్ని కూడా కలుషితం చేస్తోంది. మన జీవితాలు ఏమయితేనేమి అన్న ధోరణిలో పరిశ్రమల యజమానులు కాలుష్యాన్ని విచ్చలవిడిగా వెదజల్లుతున్నారు. ఒకప్పుడు పటాన్ చెరువు కాలుష్యంపే ఏళ్లుగా పోరాటాలు జరిగాయి. తరవాత ఎల్బినగర్ సిరిస్ కంపెనీ కాలుష్యంపైనా పోరాటాలు సాగాయి. హుస్సేన్ సాగర్ కాలుష్యం అలాగే ఉండిపోయింది. కొబ్బరినీళ్లలా హుస్సేన్ సాగర్ నీళ్లను చేస్తానన్న కెసిఆర్ కూడా పట్టించుకోలేదు. ఢిల్లీ కాలుష్యంపై సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరించినా అడుగులు పడడం లేదు. ఇప్పుడు ఉప్పాడ కాలుష్యం పై మత్స్యకారులు పోరాటం చేస్తున్నారు. దీనిపై డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ గట్టిగానే స్పందించారు. అయితే ఆయన పట్టుదల ఎంతవరకు అన్నది తేలాల్సి ఉంది. పట్టుదలతో కాలుష్యాన్ని అరికట్టగలిగితే చిరస్థాయిగా నిలిచిపోతారు. సముద్రాన్ని కాపాడుకున్నవారం అవుతాం. అలాగే విశాఖలో సముద్రజలాల కాలుష్యం కూడా ఇంతకుమించి ఉంది. వీటిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై కాలుష్య నియతం÷–రణ అధికారులతో పవన్ కళ్యాణ్ చర్చించారు. కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసు కున్నారు. దీనిపై ఎలాంటి అడుగులు వేస్తారన్నది ఇప్పుడు అందరి దృష్టి ఉంది. నిజానికి ఉప్పాడ తీరంలో ఉంటున్న వారంతా సముద్రాన్నే నమ్ముకుని చేపల వేట ద్వారా కుటుంబాలను పోషించుకుంటున్న మత్స్యకారులు. ఏళ్ల తరబడి వేటే ఆధారంగా జీవిస్తున్నారు. వీరి ఉపాధికి ఫార్మా కంపెనీలు గండి కొడుతున్నాయి. ఈ పరిశ్రమల వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెడుతుండడంతో చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కాకినాడ జిల్లా కెఎస్ఇజడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి విడిచిపెట్టేందుకు యు.కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమల్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్‌ను రెండేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. దీనిద్వారా ఫార్మా వ్యర్థాలు, విషపూరిత జలాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి నేరుగా విడుదల చేస్తున్నారు. అరబిందో పరిశ్రమ నుంచి కూడా భారీ పైపులైను ద్వారా వ్యర్థాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. నిర్వహణ ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఫార్మా కంపెనీలు, తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న హేచరీల ద్వారా రసాయనిక జలాలు, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి వదిలేస్తున్నారు. దీనివల్ల చేపలు దూరంగా వెళ్లిపోయాయి. కొన్ని చేపలు చనిపోతున్నాయి. పరిశ్రమల కాలుష్యంపై వైసిపి హయాం నుంచీ పోరాటం చేస్తున్నారు.. ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రభుత్వం మారిన తర్వాతైనా న్యాయం జరుగుతుందని ఆశించారు. వ్యర్థాలను శుద్ధి చేసిన తర్వాతే వ్యర్థాలను సముద్రంలోకి వదలాలని కోరుతున్నారు. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ నుంచి తొండంగి మండలం అద్దారిపేట వరకు సుమారు 32 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. ఈ రెండు మండలాల్లో 18 గ్రామాలకు చెందిన దాదాపు 50 వేల మంది మత్స్యకారులు చేపల వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. ఫార్మా కంపెనీల వ్యర్థాల వల్ల చేపలు చనిపోతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. మూడేళ్ల నుంచి చేపల ఉత్పత్తి తగ్గిపోయిం దని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో చిన్నబోటుపై వేటకు వెళ్తే రోజుకు రూ.5 వేల నుంచి రూ.8 వేల విలువైన మత్స్య సంపద దొరికేదని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని చెబుతున్నారు. ఒక్కసారి వేటకు వెళ్తే చిన్నబోటుకు రూ.2 వేలు, పెద్ద బోటుకు రూ.25 వేల నుంచి రూ.30వేల వరకూ ఆయిల్‌కు ఖర్చవుతుందని తెలిపారు. పెద్ద బోట్లలో 12 మంది వరకూ వేటకు వెళ్తారని, 15 రోజుల వరకూ సముద్రంలోనే ఉండాల్సి ఉంటుందన్నారు. ఆయిల్, ఐస్, ఇతర నిర్వహణకు మొత్తంగా రూ.1.50 లక్షల వరకూ ఖర్చు అవుతుందని తెలిపారు. ఖర్చులుపోనూ గతంలో రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఆదాయం సమకూరేదని, ప్రస్తుతం చేపలు దొరక్కపోవడంతో ఖర్చులు కూడా రావట్లేదని ఉప్పాడ మత్స్యకారులు తెలిపారు.గత జగన్ ప్రభుత్వ హయాం నుంచి ఈ సమస్యల పరిష్కారం కోసం మత్స్యకారులు ఆందోళనలు సాగిస్తున్నారు. మత్స్యకారులు గతేడాది ఏప్రిల్‌లో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బీచ్ రోడ్డుని పూర్తిగా నిర్బంధించి పది రోజులపాటు నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల కోడ్‌తో ఆందోళన విరమించారు. ఎన్నికల సమయంలో ఉప్పాడలో నిర్వహించిన బహిరంగ సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాట్లాడారు. కాలుష్య పరిశ్రమలను నిలిపేస్తామని హామీ ఇచ్చారు. ఆయన డిప్యూటీ సిఎం అయినప్పటికీ హామీ అమలు కాలేదు. దీంతో, మత్స్యకారులు మళ్లీ ఆందోళనబాట పట్టారు. వేల సంఖ్యలో ఉప్పాడ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించి ఇటీవలే వారితో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి వంద రోజుల సమయం కావాలని కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ ఎంతవరకు అమలవుతుందో చూడాలి. అయితే వెంటనే అధికారులతో సమస్యపై చర్చించడంతో కొంత ఆశ చిగురిస్తోంది.

# నోబెల్ శాంతి బహుమతి ఇమ్మని అడగలేదు

- మచాడతో ఫోన్‌లో మాట్లాడనని ట్రంప్ వెల్లడి
- ఆమె పోరాటానికి తన మద్దతు ఉంటుందని ప్రకటన



**వాషింగ్టన్, అక్టోబర్ 11:** ప్రతిష్టాత్మక నోబెల్ శాంతి బహుమతి దక్కకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ బహుమతి కోసం ట్రంప్ తహతహలాడిన విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ 'శాంతి' ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న మరియా కొరీనా మచాడోకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో శాంతి బహుమతి దక్కకపోవడంపై ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మరియా కొరీనా మచాడోతో ఫోన్‌లో సంభాషించినట్లు తెలిపారు. 'కొరీనా మచాడోతో ఫోన్‌లో మాట్లాడాను. నా గౌరవార్థం దాన్ని స్వీకరించినట్లు ఆమె నాతో చెప్పారు. అలా అని ఆ బహుమతి నాకు ఇచ్చేయమని నేను అడగలేదు. విపత్తు సమయంలో వెనెజువెలాలోని ప్రజలకు ఆమె చాలా సాయం చేశారు. నేను ఆమెకు తోడున్నా. ఇకముందు కూడా ఉంటా' అని వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి మరియా కొరీనా మచాడోను వరించిన విషయం తెలిసిందే. ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన మచాడో వెనెజువెలా ఉక్కు మహిళగా కూడా పేరుపొందారు. టైమ్ మ్యాగజైన్ ప్రచురించిన ప్రపంచంలోని అత్యంత పలుకుబడిగల 100 మంది ప్రముఖుల జాబితాలో కూడా ఆమె చోటు దక్కించుకున్నారు. గత ఏడాది జరిగిన వెనెజువెలా పార్లమెంట్ ఎన్నికలలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగి ప్రస్తుత అధ్యక్షుడు నికొలస్ మదురో గెలుపొందిన తర్వాత 58 ఏళ్ల మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఈ శాంతి బహుమతి దక్కడంపై మరియా కొరీనా స్పందిస్తూ.. 'స్వేచ్ఛ కోసం, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న వెనెజువెలా ప్రజలందరికీ ఈ గుర్తింపు గొప్ప ప్రేరణ ఇస్తుంది. లక్ష్యసాధనలో విజయానికి చేరువలో ఉన్నాం. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలు మాకు మిత్రులు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు మా పోరాటానికి నిర్మాణాత్మక మద్దతు ఇస్తున్న ట్రంప్‌నకు అంకితం ఇస్తున్నా' అని అన్నారు.

# వికసిత్ భారత్‌లో రైతులది ముఖ్య భూమిక

- ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలి
- ఇతర దేశాలపై ఆధారపడకుండా స్వయంసమృద్ధి సాధించాలి
- జీఎస్టీ సంస్కరణతో రైతులు, గ్రామీణ రంగానికి ప్రయోజనం
- సాగు వ్యవయం తగ్గించేందుకు ఐదేళ్లలో రూ.13లక్షల కోట్ల సబ్సిడీ
- ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిన మోదీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేయడంలో రైతులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే.. కేవలం వరి, గోధుమ పంటల పైనే కాకుండా ప్రొటీన్ అధికంగా లభించే పప్పులకు సంబంధించిన సాగును మరింత పెంచాలని రైతులకు సూచించారు. ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను పండించాలన్నారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చులు తగ్గించి.. రైతుల ఆదాయం పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్లలో వ్యవసాయ రంగంలో కేవలం రూ.5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే.. తమ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు రూ.13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం జరిగిన ప్రత్యేక కృషి ప్రోగ్రాంలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణతో రైతులు, దేశంలోని గ్రామీణ రంగానికి మరింత ప్రయోజనం చేకూరిందని మోదీ చెప్పారు. గత ప్రభుత్వాలకు వ్యవసాయం పై ఎలాంటి విజన్ లేదని విమర్శించారు. రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏ పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు వ్యవసాయరంగానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోందని వివరించారు. రైతులకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుందని వివరించారు. వ్యవసాయరంగానికి సంబంధించిన వివిధ శాఖలు ఇష్టారీతిలో వ్యవహరించడం వల్ల దేశంలోని వ్యవస్థాయ వ్యవస్థ బలహీనమవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిలో మార్పులు చేస్తూ విత్తనాల దగ్గర నుంచి మార్కెట్ వరకూ రైతులకు ప్రయోజనాలు చేకూరే లెక్కలేనని సంస్కరణలు తెచ్చామని చెప్పారు. దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు దాదాపు రెట్టింపయ్యాయని, ఆహారధాన్యాలు, పళ్లు, కాయగూరల ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరిగిందని, గతంలో ఇది 64 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండేదని చెప్పారు. 2014 నుంచి తేనె ఉత్పత్తి రెట్టింపు అయిందని అన్నారు. అభివృద్ధి భారతాన్ని కోరుకుంటే ప్రతి రంగంలోనూ ఇండియా బలపడాల్సి ఉంటుందన్నారు. ఏవో కొన్ని సాధించినంత మాత్రాన తృప్తి పడిపోరాదని సూచించారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టినప్పుడే గణనీయమైన ఫలితాలు ఉంటాయన్నారు. ఇవాళ యాస్పిరేషనల్ జిల్లాల్లో ప్రసూతి మరణాలు తగ్గాయని, చైల్డ్ హెల్త్ మెరుగైందని, విద్యాప్రమాణాలు పెరిగాయని చెప్పారు. ఈ జిల్లాలు ఇతర జిల్లాల కంటే మెరుగైన రీతిలో దూసుకెళ్తున్నాయని, ఈ మోడల్ ఆధారంగా వ్యవసాయంలో వెనుకబడిన 100 జిల్లాలను అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించామని, ఇందువల్ల అవి మరింత మెరుగైన జిల్లాలుగా మారనున్నాయని చెప్పారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించి.. ఆపై వాటిని పూర్తిగా మరిచిపోయాయని ప్రధాని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలుచేస్తోందన్నారు. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వెనకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు కూడా వేయించలేదని.. అటువంటి వాటిని తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోం దన్నారు. గ్రామీణప్రాంత ప్రజలకు విద్య, వైద్యం, నివాసం, విద్యుత్, రోడ్డు వంటి అన్నిరకాల సదుపాయాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని.. పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయన్నారు.

# వాట్సాప్ లేకుంటే ఏమి?

## అరట్టై ఉపయోగించండి • పిటిషనర్‌కు సుప్రీం సలహా



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన స్వదేశీ మెసేజింగ్ యాప్ 'అరట్టై' పేరు ఇటీవల నెట్టింట మార్మోగుతోంది. తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులోనూ దీని ప్రస్తావన వచ్చింది. వాట్సప్ ఖాతా పునరుద్ధరణకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వాట్సప్ లేకపోతే ఏం.. అర్టటై వాడొచ్చు కదా అని సూచించింది. తన ఖాతాను వాట్సప్ బ్లాక్ చేసిందని, దాన్ని పునరుద్ధరించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. సామాజిక మాధ్యమాలు ఇలా ఖాతాలను ఉన్నట్టుండి నిషేధించకుండా ఉండేలా మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తంచేసింది. ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ ఎందుకు వేశారని అడిగింది. వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది బదులిస్తూ.. పిటిషనర్ ఓ పాలీ డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్నారు. గత 10–12 ఏళ్లుగా వాట్సప్‌లోనే తన క్లయింట్‌లతో టచ్‌లో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ఖాతాను బ్లాక్ చేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. అయితే ఏంటీ? కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి. వాటిని ఉపయోగించొచ్చు కదా..! ఈ మధ్యే స్వదేశీ యాప్ 'అర్టటై' కూడా వచ్చింది. దాన్ని వాడుకోండి. మేక్ ఇన్ ఇండియా! అని సూచించింది. ఈ పిటిషన్ హైకోర్టులో కూడా విచారణకు అర్హమైంది కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. దీనిపై ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది. కోర్టు అనుమతితో పిటిషనర్ తన వ్యాజ్యాన్ని ఉపసంహరించుకున్నారు.దేశీయ సంస్థ జోహో అభివృద్ధి చేసిన అర్టటైకి విపరీతమైన ప్రజాదరణ లభిస్తోంది. ఇప్పటికే కోటి మందికి పైగా దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నారు. అర్టటై అంటే తమిళంలో పిచ్చాపాటీ సంభాషణ అని అర్థం. ఈ యాప్ ద్వారా మెసేజ్‌లు, వాయిస్, వీడియో కాల్స్ చేసుకోవటానికి, మీటింగుల్లో పాల్గొనటానికి, స్టోరీలు, ఫొటోలు, డాక్యుమెంట్స్ షేర్ చేసుకోవచ్చు.

# అఫ్ఘాన్ మంత్రి మీడియా సమావేశం

## మహిళా జర్నలిస్టులకు అందని ఆహ్వానం

## తమకు సంబంధం లేదని వెల్లడించిన కేంద్రం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** అఫ్ఘనిస్థాన్ విదేశాంగ శాఖ మంత్రి ముత్తకీ పాల్గొన్న ప్రెస్‌మీట్‌కు మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడంపై వివాదం రేగుతోంది. ఈ వివాదంపై తాజాగా కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఈ పత్రికాసమావేశం నిర్వహణలో తమ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేసింది. పత్రికా సమావేశానికి సంబంధించి అహ్వానాలు ముంబైలోని అఫ్ఘాన్ కాన్సుల్ జనరల్‌లో గల కొందరు ఎంపిక చేసిన జర్నలిస్టులకు అందాయని విదేశాంగ శాఖ తెలిపింది. ఎంబసీ పరిసరాలు భారత ప్రభుత్వ పరిధిలోకి రావని కూడా స్పష్టం చేసింది. అఫ్ఘాన్ మంత్రి ప్రెస్ మీట్‌లో మహిళా జర్నలిస్టులు ఎవరూ కానరాలేదు. పత్రికా సమావేశానికి వెళ్లేందుకు ప్రయత్నించిన కొందరు మహిళలను కూడా అడ్డుకున్నట్టు వార్తలు వచ్చాయి. దీంతో సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. మహిళా జర్నలిస్టులందరూ గౌరవప్రదమైన డ్రెస్ కోడ్‌నే అనుసరించినా వివక్ష ఎందుకని కొందరు నెట్టింట ప్రశ్నించారు. తాలిబాన్‌ల పాలనలో అఫ్ఘాన్ మహిళలు తీవ్ర అణచివేత ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. విద్య, ఉద్యోగం, రాజకీయ రంగంలో మహిళలపై అక్కడ తీవ్ర ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిపై ఐక్యరాజ్య సమితి కూడా ఆందోళన వ్యక్తం చేసింది. మానవ హక్కుల ఉల్లంఘనలు సంక్షోభస్థాయికి చేరుకున్నాయని పేర్కొంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 12 అక్టోబర్ 2025 కరీంనగర్


# మీ చర్మం ఆరోగ్యంగా ఉండడంతోపాటు ముఖ సౌందర్యం పెరగాలంటే..

## రోజూ ఈ పండ్లను తినాలి..!



చర్మం మృదువుగా, తేమగా ఉండడంతోపాటు సురక్షితంగా ఉండాలని, కాంతివంతంగా మారి మెరవాలని చాలా మంది కోరుకుంటుంటారు. అందులో భాగంగానే చర్మ సంరక్షణకు అనేక మార్గాలను అనుసరిస్తుంటారు. కొందరు బ్యూటీ పార్లర్ చికిత్సలను తీసుకుంటారు. ఇంకా కొందరు ఇంట్లోనే పలు చిట్కాలను పాటిస్తుంటారు. అయితే చర్మ సౌందర్యం, సంరక్షణ కోసం ఆయా చికిత్సలను, చిట్కాలను పాటించడం సరైందే అయినప్పటికీ ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. మనం తినే ఆహారం సరిగ్గా ఉంటేనే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మ సంరక్షణకు ఆహారం కూడా చాలా ముఖ్యమైందే అన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ క్రమంలోనే పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దాంతో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**బెర్రీలు, సిట్రస్ ఫలాలు..**

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మెంత్తంలో ఉంటుంది. ఇవి చర్మాన్ని దృఢంగా మార్చి యవ్వనంగా ఉండేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల వల్ల ఫ్రీ ర్యాడికల్స్ తొలగిపోతాయి. దీని వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకోవచ్చు. చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, నారింజ వంటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలోనూ విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయం చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. ముఖంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లను తింటుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. ముఖంపై ఉండే నల్లని మచ్చలు, మొటిమలు తొలగిపోతాయి. చర్మం సురక్షితంగా ఉంటుంది.

**బొప్పాయి పండ్లు..**

బొప్పాయి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లు మన చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ఎక్స్‌ఫోలియేటింగ్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక చర్మంపై ఉండే మృతకణాలు తొలగిపోతాయి. బొప్పాయి పండ్లలో ఉండే వటమిన్లు ఎ, సి, ఇ వల్ల మొటిమలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది. నల్లని మచ్చలు తొలగిపోతాయి. బొప్పాయిలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాల వల్ల చర్మ వాపులు తగ్గిపోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండ్లను తింటున్నా కూడా చర్మానికి మేలు జరుగుతుంది. ఈ పండ్లలో పాలిఫినాల్స్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ఈ పండ్లలో యాంటీ ఏజింగ్ గుణాలు ఉంటాయి. కనుక వీటిని తింటే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. ముఖ సౌందర్యం పెరుగుతుంది.

**అరటి పండ్లు..**

అరటి పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది చర్మానికి కావల్సిన తేమను అందిస్తుంది. ఈ పండ్లలో విటమిన్లు ఎ, బి, ఇ అధికంగా ఉంటాయి. కనుక అరటి పండ్లను తింటే పొడి చర్మం ఉన్నవారికి మేలు జరుగుతుంది. అరటి పండ్లను ఫేస్ ప్యాక్‌గా కూడా ఉపయోగించవచ్చు. దీంతో ముఖానికి కావల్సిన తేమ, మృదుత్వం లభిస్తాయి. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. పుచ్చకాయలు, కీరదోసలను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో నీరు అధిక మొత్తంలో ఉంటుంది. ఇది చర్మానికి కావల్సిన తేమను అందించి చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపించాలంటే వీటిని తరచూ తింటుండాలి. అదేవిధంగా ద్రాక్ష పండ్లను తింటున్నా కూడా చర్మానికి మేలు జరుగుతుంది. ఈ పండ్లలో రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. చర్మాన్ని సూర్య కిరణాల బారి నుంచి రక్షిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా ఆయా పండ్లను రోజూ తింటుంటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు రాకుండా యవ్వనంగా ఉంటారు.

# భ్రమలు వీడండి..



బరువు తగ్గండి నేటితరాన్ని 'ఊబకాయం' పట్టిపీడిస్తున్నది. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లతో.. 'బరువు' చేయిదాటి పోతున్నది. ఫలితంగా, అనేక రోగాలు చుట్టుముట్టే ప్రమాదం ఉన్నది. ఈ క్రమంలో బరువును అదుపులో పెట్టుకోవడానికి చాలామంది ప్రయత్నిస్తుంటారు. అందుకోసం నానా తిప్పలు పడుతుంటారు. అదే సమయంలో లేనిపోని అపోహలకు చాలామంది గురవుతున్నారు. వాటిని పక్కన పెడితేనే.. బరువు తగ్గొచ్చని నిపుణులు అంటున్నారు.

**భోజనం మానేయాల్సిందేనా?**

ఇది అచ్చంగా అపోహే! భోజనం మానేయడం వల్ల బరువు తగ్గడం అటుంచి.. కొన్ని సందర్భాల్లో బరువు పెరిగే అవకాశం కూడా ఉంటుంది. భోజనం మానేస్తే జీవక్రియ మందగిస్తుంది. కొన్నాళ్లకు ఇది అతిగా తినడానికి దారితీస్తుంది. అదే స్థిరమైన భోజన అలవాటు.. శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. బరువు తగ్గడానికి సాయపడుతుంది.

**కొవ్వు మంచిది కాదు..**

కేవలం బ్యాడ్ కొలెస్ట్రాల్ మాత్రమే బరువు పెంచుతుంది. అవకాడో, గింజలు, ఆలివ్ నూనెలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు.. నిజానికి బరువు తగ్గడానికి దోహదం చేస్తాయి.

**కార్బోహైడ్రేట్లు బరువు పెంచుతాయి..**

ఈ అపోహ చాలామందిలో ఉంటుంది. అయితే, ప్రతి కార్బోహైడ్రేట్.. ఆరోగ్యానికి హానికరం కాదు. బియ్యం, మైదా, చక్కెర లాంటి శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు తింటే.. బరువు పెరిగే అవకాశం ఉంటుంది. అదే పండ్లు, కూరగాయలు, ఇతర తృణధాన్యాల నుంచి వచ్చే కార్బోహైడ్రేట్లు.. ఫైబర్, పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి.

**వ్యాయామం ఒక్కటే చాలదు**

బరువు తగ్గడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుంది. అయితే.. అదొక్కటే సరిపోదు. చాలామంది భోజనం తక్కువ తీసుకుంటూ.. ఎక్కువ వ్యాయామాలు చేస్తుంటారు. దీనివల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. దీర్ఘకాలంలో ఇది బరువును పెంచేస్తుంది. అందుకు బదులుగా, వ్యాయామానికి తగ్గట్టుగా పోషకాహారం తీసుకోవాలి. సరైన ఆహారం తీసుకోకుంటే.. మీరు ఎన్ని వ్యాయామాలు చేసినా ఫలితం ఉండదు.



# రాత్రి పూట మీరు తినే ఆహారంలో వీటిని చేర్చుకోండి..

## అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు..

అధికంగా బరువు ఉన్నవారు రాత్రి పూట భోజనాన్ని త్వరగా ముగిస్తుంటారు. రాత్రి పూట తినే ఆహారంలో చపాతీలను చేర్చుకుంటారు. అంతే కాదు రాత్రి పూట ఆహారాన్ని తక్కువగా తింటారు. ఇలా బరువు తగ్గాలనుకునే వారు రాత్రి భోజనం పట్ల అనేక జాగ్రత్తలను పాటిస్తుంటారు. అయితే బరువు తగ్గాలంటే పలు ఆహారాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. సరైన పోషకాలు ఉండే ఆహారాలను తింటే బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ క్రమంలోనే రాత్రి పూట కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గుతారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి కనుక ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అధిక బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్న వారు రాత్రి పూట ఈ ఆహారాలను తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది.

**స్కిన్‌లెస్ చికెన్, చేపలు, కూరగాయలు..**

రాత్రి పూట ఆహారంలో స్కిన్ లెస్ చికెన్ తినవచ్చు. ఇది అద్భుతమైన ప్రోటీన్లను అందిస్తుంది. అలాగే రాత్రి పూట ఆహారంలో చేపలను తింటున్నా మేలు జరుగుతుంది. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. సోయా టోఫులో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంతోపాటు బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. పప్పు దినుసులు, శనగలను తింటున్నా కూడా ఫలితం ఉంటుంది. వీటిల్లో ఫైబర్, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గేలా చేస్తాయి. పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉండే కూరగాయలను రాత్రి పూట తినాల్సి ఉంటుంది. పాలకూర, బ్రోకలీ, కాలిఫ్లవర్, మొలకలు, క్యాప్సికం, పుట్ట గొడుగులు, గ్రీన్ బీన్స్ వంటి ఆహారాలను రాత్రి పూట తింటుంటే మేలు జరుగుతుంది.

**కినోవా, బ్రౌన్ రైస్..**

సంక్లిష్టమైన పిండి పదార్థాలు ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. కినోవా, బ్రౌన్ రైస్, చిలగడదుంపలు వంటి వాటిల్లో సంక్లిమైన పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్‌గా మారేందుకు సమయం పడుతుంది. పైగా వీటిని కాస్త తిన్నా చాలు, వీటిల్లో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇలా ఇవి బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను కూడా రాత్రి పూట తినవచ్చు. అవకాడో, బాదంపప్పు, వాల్ నట్స్, చియా సీడ్స్‌ను రాత్రి పూట తినవచ్చు. అలాగే ఆలివ్ ఆయిల్‌ను కూడా తీసుకోవచ్చు. ఇవన్నీ రాత్రి పూట తీసుకోదగిన ఆహారాలు. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి.

**ఈ కాంబినేషన్ ట్రై చేయండి..**

రాత్రిపూట ఆహారంలో చేపలను, కూరగాయలను కలిపి కాంబినేషన్‌లో తినవచ్చు. లేదా చికెన్, వెజిటబుల్ సలాడ్, ఫ్రూట్ సలాడ్ వంటి వాటిని కలిపి తీసుకోవచ్చు. బ్రౌన్ రైస్, వెజిటబుల్ సూప్‌ను కలిపి తీసుకోవచ్చు. సోయా టోఫు, కూరగాయలను కలిపి కూడా తినవచ్చు. ఇలా రాత్రి పూట భోజనాన్ని ప్లాన్ చేసుకోవచ్చు. అయితే ఆరోగ్యకరమైన ఆహారాలను తిన్నప్పటికీ వీటిని రాత్రి పూట తక్కువ మోతాదులోనే తినాలి. ఇతర ఆహారాలతో పోలిస్తే ఇవి బరువు తగ్గేందుకు మనకు ఎంతో ఉపయోగపడతాయి. కానీ ఎక్కువ మోతాదులో మాత్రం తినకూడదు. ఇక రాత్రి పూట భోజనాన్ని వీలైనంత త్వరగా తినేయాల్సి ఉంటుంది. భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 2 నుంచి 3 గంటల వ్యవధి ఉండేలా చూసుకోవాలి. చక్కెర ఉండే ఆహారాలు, ప్రాసెస్ ఫుడ్స్, శీతల పానీయాలను తాగకూడదు. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే అధిక బరువును చాలా తేలిగ్గా తగ్గించుకోవచ్చు.

# అల్లాన్ని నేరుగా తినలేరా..?

## అయితే అల్లం పాలను తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!



అల్లంను మనం నిత్యం అనేక రకాల వంటల్లో వేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మసాల వంటకాల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్లంను వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కనుక అల్లాన్ని నేరుగా తినమని లేదా అల్లం రసం సేవించాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే అల్లం ఘాటుగా ఉంటుంది కనుక దీన్ని కొందరు నేరుగా తినలేరు. కానీ అల్లాన్ని పాలలో వేసి మరిగించి కూడా తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయి. అల్లం, పాలు కాంబినేషన్ చాలా శక్తివంతంగా పనిచేస్తుంది. ఈ మిశ్రమం అనేక లాభాలను అందిస్తుంది. అల్లం పాలను రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు సైతం అవుతాయి.

**సీజనల్ వ్యాధులకు..**

అల్లంలో శక్తివంతమైన కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల అల్లం పాలను సేవిస్తుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు, జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. అల్లంలో జింజరాల్ అనే శక్తివంతమైన బయో యాక్టివ్ సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకంగా పనిచేస్తుంది. దీని వల్ల శరీరంలోని వాపులను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా కీళ్ల నొప్పులు తగ్గుతాయి. ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఈ సీజన్‌లో చాలా మందికి దగ్గు, జలుబు, ఫ్లూ వంటి సమస్యలు వస్తుంటాయి. వాతావరణం చల్లగా ఉండడం వల్ల ఈ సమస్యలు వస్తాయి. కానీ అల్లం వల్ల ఈ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అల్లం పాలను తాగుతుంటే గొంతులో గరగర, గొంతు సమస్యలు, గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ముక్కు దిబ్బడ తొలగిపోతుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న కారణంగా అల్లం పాలను సేవిస్తుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారి రోగాలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు అనిపించడం, ప్రయాణాల్లో వాంతులు అవడం వంటి సమస్యలు ఉన్నవారు అల్లం పాలను తాగుతుంటే వెంటనే ఉపశమనం లభిస్తుంది. ఈ పాలను తాగడం వల్ల నిద్రలేమి సైతం తగ్గిపోతుంది. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ నిద్రను ప్రేరేపిస్తుంది. కనుక రాత్రి పూట ఈ పాలను తాగితే ఎంతో మేలు జరుగుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. అల్లం పాలను రోజూ సేవిస్తుంటే కొలెస్ట్రాల్ లెవల్స్, బీపీ తగ్గుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ మిశ్రమంలో ఉండే పొటాషియం బీపీని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**ఇలా తయారు చేయండి..**

ఇక అల్లం పాలను చాలా సులభంగా తయారు చేయవచ్చు. అందుకు గాను ఒక పాత్రలో పాలను తీసుకుని అందులో తురిమిన అల్లం వేసి 4 నుంచి 5 నిమిషాల పాటు బాగా మరిగించాలి. అనంతరం అందులో నల్ల మిరియాల పొడి, దాల్చిన చెక్క పొడి వేయాలి. తరువాత స్టవ్ ఆర్పి పాత్రను దించుకోవాలి. అనంతరం అందులో బెల్లం పొడి వేసి బాగా కలపాలి. అవసరం అనుకుంటే అందులో డ్రై ఫ్రూట్స్ లేదా కుంకుమ పువ్వును కలుపుకోవచ్చు. దీంతో పాలు రుచిగా ఉంటాయి. ఇక అలా తయారైన అల్లం పాలను గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. దీంతో అనేక లాభాలు కలుగుతాయి.

అయితే అల్లంను తాజాగా ఉండేలా చూసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మరీ అతిగా మరిగించకూడదు. అవసరం అనుకుంటే యాలకుల పొడి కూడా కలుపుకోవచ్చు. ఇక పొట్టలో ఎల్లప్పుడూ అసౌకర్యంగా ఉండేవారు, విరేచనాలు అవుతున్నవారు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడుతున్న వారు, అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, మొటిమలు, ఇతర చర్మ సమస్యలు ఉన్నవారు ఈ పాలను తాగకూడదు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## ఘనంగా బులాయి సంబరాలు

**నేటి సాక్షి, వాంకిడి :** మండల కేంద్రంలోని కేబీనగర్‌లో 9రోజుల నుండి బులాయ్ సంబరాలను ఆడపడుచులు ఘనంగా నిర్వహించుకున్నారు. శనివా రం చివరి రోజున వాంకిడి మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. తదనంతరం మహిళలు స్థానిక వాగులో బులాయిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుడిసెల శంకర్, సునర్కర్ శివాజీ, కొయ్యల జీవన్, కొయ్యల అన్నారావ్, ఉప్పెసాగర్, జాడే శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## యథావిధిగా ప్రజావాణి కొనసాగింపు

**నేటి సాక్షి, ఆసిఫాబాద్ టౌన్ :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్ర మం యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసు కోవాలని తెలిపారు.

## దన్ ధాన్య కృషి పథకాన్ని వినియోగించుకోవాలి



**నేటి సాక్షి, జైనూర్:** వ్యవసాయ రంగంలో వెనుకబడిన రైతుల జీవన ప్రమాణాల మెరుగు కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన పీఎం దన్ ధాన్య కృషి యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసార మాధ్యమం ద్వారా వం-ర్చువల్ గా ప్రారంభించిన పీఎం దన్ ధాన్య కృషి యోజన.. ఆత్మనిర్భత పథకంలో రైతులతో కలిసి పాల్గొన్నారు. ప్రసార మాధ్యమం తిలకించిన అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ రంగంలో రైతులు పాడి, పశు, మత్స్య సంపదలో రాణించడానికి ప్రత్యేక ప్రోత్సాహకం అందిస్తుందని అన్నారు. దేశ వ్యాప్తంగా అత్యంత వెనుకబడిన వంద జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఈ పథకం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవ్ రావు, మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, మాజీ సర్పంచ్ లు మెస్రం గోవింద్ రావు, కుమరా శ్యామరావు, మెస్రం భూపతి, నాయకులు మెస్రం అంబాజీ రావు, పెందుర్ ప్రకాష్, కనక గంగారం, మండాడి లింగు, ఆత్రం యాదవ్ రావు, ఆత్రం ఆనంద్ రావు, మధు, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## సిరిగిరి హత్య కేసులో మరో నిందితుడి అరెస్ట్

**రిమాండ్ కు తరలింపు ● వివరాలు వెల్లడించిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**నేటి సాక్షి, వేములవాడ:** ఇటీవల వేములవాడలో సంచలనం రేపిన రియాల్టర్ సిరిగిరి రమేష్ హత్య కేసులో మరో నిందితుడు చిర్రం రవిని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చందుర్తి మండలంలో చిర్రం రవికి చెందిన భూమిని పెట్రోల్ బంక్ ఏర్పాటులో భాగంగా సిరిగిరి రమేష్ కు రిజిస్ట్రేషన్ చేశాడు. పెట్రోలు బంకు మంజూరుకాక పోవడంతో రమేష్ ఇట్టి భూమిని రవికి తెలియకుండా వేరే వ్యక్తులకు అమ్మే ప్రయత్నం చేయగా వీరి మధ్య వివాదం ఏర్పడింది. ఈ కేసులో రిమాండ్ లో ఉన్న వెంకటేష్, వంశీలు రవికి మిత్రులు కావడంతో ముగ్గురు కలిసి సిరిగిరి రమేష్ ను పథకం ప్రకారం హత్య చేసినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా రమేష్ కు సంబంధించిన పలు భూమి, ఫ్లాట్ల విషయాల్లో జరిగిన మోసాలపై బాధితులు రవి వద్దకు వస్తుండడంతో పలుమార్లు వీరి మధ్య గొడవలు జరిగినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో రమేష్ పట్ల కోపంతో పక్కా ప్లాన్ ప్రకారం హత్య చేసినట్లు తెలిపారు. హతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ హత్య కేసులో నేరస్తులను పట్టుకోవడంలో కృషి చేసిన సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్సై రామ్మోహన్, సిబ్బంది తిరుపతి, సమియుద్దిన్, రాజకుమార్, పాష, గోపాల్ లను ఏఎస్పీ అభినందించారు.





# రాజన్న, భీమన్న ఆశీస్సులతో లోకకల్యాణం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభం

**నేటి సాక్షి,వేములవాడ :** వేములవాడ రాజన్న, భీమన్నల ఆశీస్సులతో లోకకల్యాణం జరగాలని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధిలో భాగంగా శనివారం ఉదయం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. రాజన్న ఆలయంలోని ఉత్సవమూర్తులైన పార్వతిరాజరాజేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారలను రాజన్న ఆలయం నుంచి అర్చక పరివారంతో ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో ఊరేగింపుగా భీమన్న ఆలయానికి తీసుకువచ్చారు. ఈవోతో కలిసి భీమన్న ఆలయంలో కోడెమొక్కును చెల్లించుకున్నారు. శ్రీభీమేశ్వర, శ్రీనగరేశ్వర స్వామి వారి ఆలయాల్లో ఏర్పాటు చేసిన పలు ఆర్జిత సేవలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఈవో రమాదేవి, ఆర్డీవో రాధాబాయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. శృంగేరి పీఠాధిపతుల అనుమతి, సలహాలు, సూచనలు తీసుకుని ఆలయ విస్తరణ చేపడుతున్నామన్నారు. రాజన్న ఆలయంలో జరుగుతున్న పనుల నేపథ్యంలో స్వామి వారికి ఏకాంత సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. శ్రీపార్వతిపరమేశ్వరుల ఉత్సవ మూర్తులను, క్షేత్రపాలకుడు అనంత పద్మనాభస్వామి ఉత్సవమూర్తులను భీమేశ్వర ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఆర్జిత సేవలు కల్పిస్తామన్నారు. రానున్న మరో వంద సంవత్సరాల వరకు భక్తులక ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈ నెల 19వ తేదిన శృంగేరి పీఠాధిపతి విదిశేఖర భారతి శర్మ స్వామి వేములవాడకు రానున్నారని, శ్రీస్వామి వారిని దర్శించుకుని పలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతాప రామకృష్ణ, ఏఈవోలు శ్రవణ్‌కుమార్, అశోక్, శ్రీనివాస్, జయకుమారి కాంగ్రెస్ నాయకులు రొండి రాజు, కనికరపు రాకేష్, సంద్రగిరి శ్రీనివాస్, నిత్యానందరావు, నాగం కుమార్, పిల్లి కనుకయ్య, గాలిపెల్లి స్వామి, పాత సత్యలక్ష్మీ తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో కోడెమొక్కు..

వేములవాడ భీమేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం కోడెమొక్కులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించి కోడెమొక్కులను ప్రారంభించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోడె మొక్కు చెల్లించుకున్నారు.






## స్నేక్ క్యాచర్‌కు ఏఎస్పీ సన్మానం

**నేటి సాక్షి,వేములవాడ:** స్నేక్‌క్యాచర్‌మాదాసు జగదీష్‌ను ఏఎస్పీ శేషాద్రిని శనివారం తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. వేములవాడ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుల నుంచి కొండచిలువలు జనావాసాల్లోకి రాగా, రంగంలోకి దిగిన స్థానిక మాదాసు జగదీష్ తన చాకచక్యం, అనుభవంతో ఆ కొండచిలువలను సురక్షితంగా పట్టుకుని దూర ప్రాంతంలోని అడవిలో వదిలిపెట్టాడు. సకాలంలో స్పందించి కొండచిలవల నుండి ప్రమాదం జరగకుండా కాపాడిన మాదాసు జగదీష్‌ను తన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రకృతి విపత్తుల సమయంలో అడవి జంతువులు జనావాసాల్లోకి రావడం సహజమని, వాటిని హింసించకుండా పట్టుకుని సురక్షితంగా అడవిలో వదిలిపెట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రి రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజలకు ఒకే చోట అన్నిరకాల న్యాయ సేవలు

**హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్**

**నేటి సాక్షి, మంచిర్యాల:** జిల్లా ప్రజలకు ఒకే చోట అన్నిరకాల న్యాయ సేవలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలకు అన్నిరకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందుకు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమపాక, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ వీరయ్య, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, న్యాయవాదులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఒకేచోట జిల్లా స్థాయిలో అన్నిరకాల న్యాయస్థానాల సేవలు అందించేందుకు రూ.81 కోట్ల అంచనాతో భవన నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కోర్టు భవనం శంకుస్థాపన పండగల జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. పోక్సో, ఫ్యామిలీ కోర్టులను కలుపుకొని 10o2 కోర్టులతో భవన సముదాయాన్ని నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. 2027 జూన్ మాసం నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. భారత న్యాయ నిర్మాణ వ్యవస్థ ద్వారా 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర బడ్జెట్ నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. గోదావరి నదీ తీరాన కేంద్రీకృతమైన మంచిర్యాల జిల్లాలో వరి, పత్తి పంటలు పండుతున్నాయని, ఆధ్యాత్మికతకు నెలవైన మంచిర్యాల జిల్లాలో గూడెంలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, గాంధారి ఖిల్లా వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు, శివ్వారం మొసళ్ళ అభయారణ్యం, సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు తవ్వకంతో పాటు విద్యుత్ ఉత్పాదకత కలిగి ఉందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కోర్టు, వినియోగదారుల ఫోరం ఏర్పాటుకు తగు ప్రతిపాదనలు పంపిస్తే త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా తమవంతు కృషి చేస్తానని అన్నారు. 20 నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. మితిమీరిన స్వార్థం, స్వార్థ మనస్తత్వ ధోరణి సమాజంలో అన్ని సమస్యలకు కారణమని, ప్రతిఒక్కరూ ధర్మ మార్గంలో పనిచేసుకుంటూ వెళ్తే ఎలాంటి సమస్యలకు అవకాశం ఉండదని పేర్కొన్నారు. శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుందని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణంతో కోర్టు సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటాయని, భవన నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నిర్ణీత వ్యవధిలో, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. తద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అనంతరం వివిధ న్యాయ సంఘాల ప్రతినిధులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం 12 అక్టోబర్ 2025 కరీంనగర్


# టీమిండియా భారీ స్కోరు

## 578-5 వద్ద తొలి ఇన్నింగ్ డిక్లేర్

## సెంచరీలతో అదరగొట్టిన జైస్వాల్, గిల్!

## వెస్టిండీస్ నాలుగు వికెట్లకు 140 పరుగులు

## ఇంకా 378 పరుగుల వెనుకంజలో విండీస్

తొలి టెస్టును ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో కైవసం చేసుకున్న టీమిండియా రెండో టెస్టులోనూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. శనివారం రెండో రోజు ఆటముగిసే సరికి వెస్టిండీస్ 43 ఓవర్లలో నాలుగు వికెట్లకు 140 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ ఆలిక్ అతనాజ్ (41) టాప్ స్కోరర్ గా నిలిచాడు. క్రీజులో షాయ్ హోప్ (31 బ్యాటింగ్), వికెట్ కీపర్ బ్యాటర్ టెవిన్ ఇమ్లాచ్ (14 బ్యాటింగ్) ఉన్నారు. ఇంకా 378 పరుగుల వెనుకంజలో విండీస్ నిలిచింది. భారత బౌలర్లలో రవీంద్ర జడేజాకు మూడు వికెట్లు దక్కాయి. కుల్దీప్ యాదవ్ కు ఒక వికెట్ దక్కింది. అంతకుముందు తొలి ఇన్నింగ్సు ను 578-5 వద్ద భారత్ డిక్లేర్ చేసింది. జోమెల్ వర్రికాన్ కు మూడు వికెట్లు దక్కాయి. రవీంద్ర జడేజా(3/98) తీన్మార్ బౌలింగ్‌తో రెండో రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 43 ఓవర్లలో 4 వికెట్లకు 140 పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 378 పరుగుల వెనుకంజలో ఉంది. ఓపెనర్లు త్యాగనరైన్ చంద్రపాల్(67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 34), జాన్ కాంప్‌బెల్(25 బంతుల్లో 2 ఫోర్లతో 10) మరోసారి నిరాశపర్చగా.. అలిక్ అథనాజే(84 బంతుల్లో 5 ఫోర్లతో 41), షైహోప్(46 బంతుల్లో 5 ఫోర్లతో 31 బ్యాటింగ్) పర్వాలేదనిపించారు. రోస్టన్ ఛేజ్(0) డకౌటవ్వగా.. టెవిన్ ఇమ్లాచ్(14 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్(196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43), ధ్రువ్ జురెల్(79 బంతుల్లో 5 ఫోర్లతో 44), కేఎల్ రాహుల్(54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్(3/98) మూడు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. మూడో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. వెస్టిండీస్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకొని బ్యాటింగ్ చేస్తే.. మ్యాచ్ రసవత్తరంగా మారుతుంది. అలా కాకుండా పెవిలియన్ క్యూ కడితే భారత్ ఏకపక్ష విజయాన్నందుకోనుంది. రెండో రోజు ఆటలోనూ మూడు సెషన్లలో టీమిండియా ఆధిపత్యం చెలాయించింది. 318/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. రెండో ఓవర్‌లోనే అనవసర పరుగుకు ప్రయత్నించి యశస్వి జైస్వాల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో సమన్వయ లోపం కారణంగా అతను డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డితో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో గిల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా.. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడిన గిల్ తొలి సెషన్‌ను ముగించాడు. దాంతో టీమిండియా 427/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.రెండో సెషన్‌లోనూ సాధికారికంగా బ్యాటింగ్ చేసిన గిల్.. 177 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ధ్రువ్ జురెల్ కూడా అతనికి అండగా నిలిచాడు. హాఫ్ సెంచరీ ముంగిట రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో ధ్రువ్ జురెల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 102 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ఇండియా తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్.. భారత పేసర్లను ఆచితూచి ఆడింది. దాంతో జడేజాను బరిలోకి దింపిన గిల్ ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఓపెనర్ కాంప్‌బెల్ కొట్టిన షాట్‌ను షార్ట్ లెగ్ ఫీల్డర్ సాయి సుదర్శన్ అద్భుతంగా అందుకున్నాడు. ఈ క్యాచ్ పట్టే క్రమంలో అతని చేతికి గాయమైంది. క్రీజులోకి వచ్చిన అథనజేతో కలిసి చంద్రపాల్ ఆచితూచి ఆడాడు. దాంతో 26/1 స్కోర్‌తో విండీస్ టీబ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లో విండీస్ ద్వయం సాధికారికంగా బ్యాటింగ్ చేసింది. ఓపికగా ఆడిన ఈ జోడీ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. హాఫ్ సెంచరీ దిశగా సాగిన చంద్రపాల్‌ను జడేజా రాహుల్ సాయంతో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 66 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. షైహోప్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించిన అలిక్ అథనజే(41)ను కుల్దీప్ యాదవ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే రోస్టన్ ఛేజ్(0)ను జడేజా డకౌట్ చేశాడు. క్రీజులోకి వచ్చిన ఇమ్లాచ్‌తో కలిసి షైహోప్ మరో వికెట్ పడకుండా ఆచితూచి ఆడి రెండో రోజు ఆటను ముగించాడు.






# నఖ్వీపై కఠిన చర్యలకు బీసీసీఐ రంగం సిద్ధం



ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత్ విజయం సాధించిన తర్వాత, విజేతలకు ట్రోఫీ అందించే విషయంలో తలెత్తిన వివాదం మరింత ముదురుతోంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మోసిన్ నఖ్వీ వ్యవహరించిన తీరుపై బీసీసీఐ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ట్రోఫీని నఖ్వీ చేతుల మీదుగా తీసుకోడానికి భారత జట్టు నిరాకరించడంతో ఆయన ట్రోఫీని ఏసీసీ హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉంచాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో నఖ్వీని ఐసీసీ బోర్డు ఆఫ్ డైరెక్టర్ పదవి నుంచి తొలగించేందుకు బీసీసీఐ బలమైన చర్యలు తీసుకోబోతోందని తెలుస్తోంది. ట్రోఫీని స్వయంగా తానే వచ్చి కెప్టెన్‌కు లేదా బీసీసీఐ ప్రతినిధులకు ఇస్తానని నఖ్వీ మొండిగా చెబుతున్నప్పటికీ, ఆసియా కప్‌కు పాకిస్థాన్ అధికారిక ఆతిథ్యం ఇచ్చింది కాబట్టి, విజేతగా నిలిచిన భారత్‌కు ట్రోఫీని తక్షణమే అప్పగించాల్సిందేనని బీసీసీఐ స్పష్టం చేస్తోంది. నఖ్వీ వివాదాస్పద వైఖరిపై బీసీసీఐ తీవ్రంగా స్పందించాలని నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. న్యూస్ ఏజెన్సీ పీటీఐ నివేదిక ప్రకారం.. బీసీసీఐ ఇప్పుడు నఖ్వీని మందలించాలని, ఐసీసీలోని బోర్డు ఆఫ్ డైరెక్టర్ పదవి నుంచి తొలగించాలని కూడా చూస్తోంది. ఈ టోర్నీకి పాకిస్థాన్ అధికారిక ఆతిథ్యం ఇచ్చింది కాబట్టి, నఖ్వీ స్వయంగా ట్రోఫీని ఇవ్వడానికి పట్టుబట్టడం లేదా బీసీసీఐకి పంపకుండా నిరాకరించడం సరైనది కాదని బీసీసీఐ భావిస్తోంది. బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా కూడా ఆసియా కప్ నఖ్వీ వ్యక్తిగత సొత్తు కాదని గట్టి కౌంటర్ ఇచ్చారు. నఖ్వీ ధోరణి ఇలాగే కొనసాగితే కఠిన చర్యలకు ఉపక్రమించే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ ఆసియా కప్ టోర్నీలో భారత్, పాకిస్థాన్ మధ్య శత్రుత్వం మ్యాచ్‌ల కంటే ఎక్కువగా చర్చనీయాంశమైంది. టోర్నీ మొదటి మ్యాచ్‌లోనే పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో షేక్ హ్యాండ్ ఇవ్వకుండా దూరం ఉండాలని ఐసీసీ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ చెప్పారంటూ పీసీబీ ఆరోపించింది. గ్రూప్ %ాా% మ్యాచ్ సమయంలో తమ డిమాండ్స్ నెరవేర్చకపోతే యూఏఈతో జరగబోయే మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలని కూడా పాకిస్థాన్ ఆలోచించినట్లు నివేదికలు వచ్చాయి. సూపర్ 4, ఫైనల్ మ్యాచ్‌లలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య వాగ్వాదాలు జరిగాయి. బీసీసీఐ, పీసీబీ ఫిర్యాదుల మేరకు ఐసీసీ ఆటగాళ్లకు జరిమానాలు కూడా విధించింది.

# భారీ మార్పులకు సిద్ధమవుతోన్న రాజస్థాన్ రాయల్స్

## సంజు శాంసన్ ను వదులుకునే అవకాశం!!



ఐపీఎల్ 2026 సీజన్ కోసం ఫ్రాంచైజీలు ఇప్పటి నుంచే తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఈ క్రమంలో గత సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేని రాజస్థాన్ రాయల్స్ జట్టు భారీ మార్పులకు సిద్ధమవుతోంది. గత సీజన్‌లో తొమ్మిదో స్థానంలో నిలిచిన ఆర్ఆర్.. కొత్త కెప్టెన్, కొత్త ఆటగాళ్లతో బరిలోకి దిగాలని చూస్తోంది. ఈ మెగా ఆక్షన్ ముందు జట్టులో కీలకమైన ముగ్గురు ఆటగాళ్లను, ముఖ్యంగా ప్రస్తుత కెప్టెన్ సంజు శాంసన్‌ను కూడా విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రాజస్థాన్ రాయల్స్‌లో జరగబోయే అతి పెద్ద మార్పులలో ఒకటి, జట్టు కెప్టెన్ సంజు శాంసన్‌ను విడుదల చేయడం. గత సీజన్‌లో జట్టు వైఫల్యం, శాంసన్ వ్యక్తిగత ప్రదర్శనపై ప్రభావం చూపింది. గత సీజన్‌లో గాయాలతో బాధపడిన సంజు కేవలం 9 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అంతేకాకుండా కెప్టెన్సీ ఒత్తిడి అతని బ్యాటింగ్‌పై ప్రభావం చూపింది. సంజు శాంసన్ తన ఐపీఎల్ కెరీర్‌ను 2013 లో రాజస్థాన్ రాయల్స్‌తోనే ప్రారంభించాడు. అతను ఐపీఎల్‌లో ఇప్పటివరకు చేసిన 4,704 పరుగులు రాజస్థాన్ తరఫున చేసినవే. అయినప్పటికీ, నిరంతర గాయాలు, కమాండింగ్ కెప్టెన్సీ చేయలేకపోవడం వంటి కారణాల వల్ల ఫ్రాంచైజీ అతనిని మెగా ఆక్షన్ ముందు విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. రాజస్థాన్ రాయల్స్ విడుదల చేయాలని యోచిస్తున్న మరో కీలక ఆటగాడు శ్రీలంక స్పిన్నర్ మహీష్ తీక్షణ. గత సీజన్‌లో తీక్షణను ఆర్ఆర్ జట్టు రూ. 4.40 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అతని ప్రదర్శన అంచనాలను అందుకోలేకపోయింది. అతను ఆడిన సీజన్ మొత్తంలో కేవలం 11 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. అంతేకాకుండా, అతని ఎకానమీ రేటు 9.26 గా, బౌలింగ్ సగటు 37 కంటే ఎక్కువగా ఉండటం తీవ్ర నిరాశ కలిగించింది. జట్టు మేనేజ్‌మెంట్ ఇప్పుడు పవర్ ప్లే, డెత్ ఓవర్లలో ప్రభావం చూపగల మంచి స్పెషలిస్ట్ స్పిన్నర్ కోసం చూస్తోంది. ఈ నేపథ్యంలో తీక్షణను విడుదల చేసి మెరుగైన స్పిన్ ఆప్షన్లను పరిశీలించే అవకాశం ఉంది. వెస్టిండీస్‌కు చెందిన విధ్వంసకర బ్యాట్స్‌మెన్ షిమ్రాన్ హెట్‌మయర్‌ను కూడా విడుదల చేసే అవకాశం ఉంది. హెట్‌మయర్ గత కొన్ని సీజన్లుగా తన స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోతున్నాడు. అతన్ని రూ. 11 కోట్లకు రిటైన్ చేసుకున్నారు. అయితే, 2025 సీజన్‌లో అతను 14 మ్యాచ్‌లలో కేవలం 239 పరుగులు మాత్రమే చేశాడు. జట్టుకు ముఖ్యమైన ఫినిషర్ పాత్రలో అతను పూర్తిగా విఫలమయ్యాడు. 2022 సీజన్ తర్వాత హెట్‌మయెర్ ఏ సీజన్‌లోనూ 300 పరుగుల మార్కును చేరుకోలేకపోయాడు. అందుకే, రాజస్థాన్ రాయల్స్ ఇప్పుడు అతన్ని విడుదల చేసి, ఆక్షన్ ద్వారా కొత్త ఫినిషర్ లేదా విదేశీ పవర్ హిట్టర్‌ను తీసుకోవాలని ప్రణాళిక వేస్తోంది. రాజస్థాన్ రాయల్స్ 2026 సీజన్‌కు పూర్తిగా కొత్త వ్యూహం, కొత్త ముఖాలతో ముందుకు రావాలని నిర్ణయించుకుంది. జట్టును బలోపేతం చేయడానికి అనుభవజ్ఞులైన ఆల్‌రౌండర్‌లు, స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌లపై దృష్టి సారించనుంది. ఈ మెగా ఆక్షన్ ముందు ఈ ముగ్గురు కీలక ఆటగాళ్లను విడుదల చేయడం ద్వారా, ఆర్ఆర్ వచ్చే సీజన్‌ను కొత్త కెప్టెన్, కొత్త ఆలోచనలతో ప్రారంభించడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

# టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా చరిత్ర

## వరుసగా ఐదు వికెట్లకు 50 ప్లస్ భాగస్వామ్యాలు

## 65 ఏళ్లలో ఇదే తొలిసారి!

టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా చరిత్ర సృష్టించింది. 65 ఏళ్ల తర్వాత వెస్టిండీస్‌పై వరుసగా ఐదు వికెట్లకు 50 ప్లస్ భాగస్వామ్యాలను నమోదు చేసిన జట్టుగా భారత్ అరుదైన రికార్డ్ నమోదు చేసింది. వెస్టిండీస్‌తో న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా ఈ ఫీట్ సాధించింది. ఈ ఇన్నింగ్స్‌లో టీమిండియా టాప్-5 బ్యాటర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, నితీష్ కుమార్ రెడ్డి, ధృవ్ జురెల్ వరుసగా ఐదు వికెట్లకు 50ం రన్స్ పార్ట్‌నర్‌షిప్స్ అందించారు. తొలి వికెట్‌కు రాహుల్-జైస్వాల్ 58, రెండో వికెట్‌కు జైస్వాల్-సాయి సుదర్శన్ 193, మూడో వికెట్‌కు జైస్వాల్-శుభ్‌మన్ గిల్ 69, నాలుగో వికెట్‌కు శుభ్‌మన్ గిల్-నితీష్ కుమార్ రెడ్డి 91, ఐదో వికెట్‌కు శుభ్‌మన్ గిల్-ధ్రువ్ జురెల్ 102 పరుగుల భాగస్వామ్యాలను నమోదు చేశారు. 1960 తర్వాత వెస్టిండీస్ జట్టుపై ఒక టీమ్ వరుసగా ఐదు వికెట్లకు 50 ప్లస్ రన్స్ పార్ట్‌నర్‌షిప్స్ నమోదవ్వడం ఇదే తొలిసారి. గతంలో ఈ రికార్డ్‌ను వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా నమోదు చేసింది. 1960లో బ్రిస్బేన్ వేదికగా జరిగిన గబ్బా టెస్ట్‌లో ఆసీస్ ఈ ఫీట్ సాధించింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా ఈ ఫీట్ సాధించడం మూడో సారి. 1993లో తొలిసారి, 2023లో ఆస్ట్రేలియాపై రెండో సారి టీమిండియా వరుసగా 5 వికెట్లకు 50 ప్లస్ రన్స్ భాగస్వామ్యాలను నమోదు చేసింది. తాజాగా మరోసారి ఈ ఫీట్ అందుకుంది.

# కోచ్‌గా న్యూజిలాండ్ చేతిలో పరాజయాన్ని మరిచిపోలేను

## టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్



టీమిండియా హెడ్ కోచ్‌గా సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఎదురైన సిరీస్ పరాజయాన్ని తాను మరిచిపోలేనని గౌతమ్ గంభీర్ తెలిపాడు. జీవితాంతం ఈ ఓటమి తనను వెంటాడుతుందని చెప్పాడు. ఈ పరాజయాన్ని మరిచిపోయే ప్రయత్నం కూడా చేయనని, తమ ఆటగాళ్లకు పదే పదే గుర్తు చేస్తానని కూడా చెప్పాడు. రాహుల్ ద్రవిడ్ అనంతరం టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్.. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఆసియా కప్ 2025 టోర్నీల్లో టీమిండియాను విజేతగా నిలిపాడు. కానీ సుదీర్ఘ ఫార్మాట్‌లో మాత్రం గంభీర్ హెడ్ కోచ్‌గా ఘోర పరాజయాలను చవిచూసాడు. అతని పర్యవేక్షణలో టీమిండియా సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్ అయ్యింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై క్లీన్ స్వీప్ కావడం ఇదే తొలిసారి. ఈ పరాజయంతో టీమిండియా డబ్ల్యూటీసీ 2025 ఫైనల్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. తాజాగా ఈ పరాజయంపై స్పందించిన గంభీర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వెస్టిండీస్‌తో రెండో టెస్ట్ సందర్భంగా రెండో రోజు ఆట లంచ్ బ్రేక్‌లో అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన గంభీర్.. డబ్ల్యూటీసీ ఛాంపియన్‌గా నిలవాలంటే విదేశాల్లో కూడా రాణించాలని చెప్పాడు. 'వరల్డ్ బెస్ట్ టెస్ట్ టీమ్‌గా ఎదగాలంటే సొంతగడ్డపైనే కాకుండా విదేశాల్లోనూ ఆధిపత్యం కనబర్చాలనేది నా ఆలోచన. ఈ యువ జట్టు ఆ ఆలోచనను అమలు చేసింది. అత్యంత కఠినమైన ఇంగ్లండ్ పర్యటనలో పెద్దగా అనుభవం లేని మా యువ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఫలితం ఎలా ఉన్నా.. ప్రతీ రోజు మా ఆటగాళ్లు పోరాడిన తీరు అద్భుతం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించాలంటే సొంతగడ్డపై ఆధిపత్యం చెలాయిస్తే సరిపోతుందనే సిద్ధాంతాన్ని నేను నమ్మను. ఎందుకంటే సొంతగడ్డపై మాత్రమే రాణిస్తే.. వరల్ట్ టెస్ట్ ఛాంపియన్‌గా నిలిచేందుకు ఏ మాత్రం అర్హులు కారు.కోచ్‌గా న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ ఓటమిని మర్చిపోకూడదు కూడా. ఈ ఓటమిని మా ఆటగాళ్లకు పదే పదే గుర్తు చేయాలి. ఓటమిని మరిచి ముందుకు వెళ్లడం ముఖ్యమే. కానీ కొన్నిసార్లు గతాన్ని కూడా గుర్తుంచుకోవాలి. ఎందుకంటే గతాన్ని మర్చిపోతే తేలికగా తీసుకోవడం మొదలుపెడుతారు. దేనిని కూడా తేలికాగా తీసుకోకూడదు. ఎందుకంటే న్యూజిలాండ్‌ను మేం సునాయసంగా ఓడిస్తామని అంతా అనుకున్నారు. కానీ ఫలితం మరోలా వచ్చింది. ఇదే వాస్తవం. ఆట అంటేనే ఇలా ఉంటుంది.నన్ను అడిగితే న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయాన్ని డ్రెస్సింగ్ రూమ్‌లో పదే పదే మా ఆటగాళ్లకు గుర్తు చేస్తూ ఉండాలని చెబుతాను. అందేకే మేం ప్రత్యర్థిని ఇంచ్ కూడా తేలికగా తీసుకోం. ప్రతికూల పరిస్థితుల్లో శుభ్‌మన్ గిల్ ఎలా రియాక్ట్ అవుతాడో అని నాకు చూడాలని ఉంది. అతనికి నేను ఎప్పుడూ అండగా ఉంటాను. అతనిపై ఈగ కూడా వాలనివ్వను. విమర్శలను స్వీకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. అతను సరైన డైరెక్షన్‌లో నడిచే వరకు అండగా ఉంటాను.'అని గౌతమ్ గంభీర్ చెప్పుకొచ్చాడు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలూ..



# రౌడీ జనార్ధన్‌గా వస్తున్న విజయ్ దేవరకొండ



వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు విజయ్ దేవరకొండ.. ఈ హీరో మరో చిత్రం 'రౌడీ జనార్ధన్' ప్రారంభమైంది. రవి కిరణ్ కోలా దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో విజయ్ సరసన కీర్తి సురేశ్ నటిస్తున్నారు. శనివారం పూజా కార్యక్రమాలతో ఈ సినిమా ప్రారంభమైంది. నిర్మాత అల్లు అరవింద్ కల్‌ఆప్ కొట్టారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట షేర్ అవుతున్నాయి. ఈ కార్యక్రమానికి నిర్మాతలు దిల్ రాజు, అల్లు అరవింద్ హాజరయ్యారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడే రవికిరణ్ కోలా. తొలి మూవీకి భిన్నంగా ఈసారి విజయ్‌తో యాక్షన్‌కు ప్రాధాన్యం ఉన్న కథను తెరకెక్కించనున్నారు. ఈనెల 16 నుంచి ముంబయిలో ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. మొదటిసారి విజయ్ సరసన కీర్తి సురేశ్ కనిపించనుండడంతో దీనిపై ఆసక్తి ఏర్పడింది.



# లక్‌కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే తెలుగులో గ్రాండ్ సక్సెస్ అందుకున్న భామల్లో ఒకరు కృతిశెట్టి. ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. అద్భుతమైన నటనతో కుర్రకారు మనసు దోచేసిన కృతిశెట్టి ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంది. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు మాత్రం కృతిశెట్టికి నిరాశనే మిగిల్చాయని చెప్పాలి. కృతిశెట్టి హీరోయిన్‌గా నటించిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. ఈ వరుస ఫెయిల్యూర్స్ టాలీవుడ్‌లో కృతిశెట్టి ప్రయాణంపై ప్రభావం చూపించాయి. అయితే ఇక చేసేదేమి లేక తమిళంలో తన లక్‌ను పరీక్షించుకోవాలనుకున్నకృతిశెట్టి అక్కడ మూడు సినిమాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పాపులర్ యాక్టర్లతో సినిమాలు చేసి.. షూటింగ్స్ పూర్తి చేసినా పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చాయి. తీవ్ర నిరాశలో ఉ ండిపోయిన కృతిశెట్టి అభిమానుల కోసం వరుసగా ఆ సినిమాలు విడుదలకు రెడీ అయ్యాయి. పై మూడు సినిమాలు ఒకేసారి ఒకే నెలలో విడుదలకు ముస్తాబవుతున్నాయి. ఈ మూడు ప్రాజెక్టులు కూడా డిసెంబర్ నెలలోనే రిలీజ్ కాబోతుండటం విశేషం. కృతిశెట్టి కార్తీతో కలిసి నటిస్తున్న వా వాథియార్, ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్, రవిమోహన్ సినిమాలు డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. చాలా కాలంగా సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న కృతిశెట్టికి ఈ డిసెంబర్ అయినా కలిసి రావాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు.

# సిద్ధూ సినిమా.. ఓ రొమాంటిక్ డ్రామా

## హీరోయిన్ శ్రీనిధిశెట్టి



కేజీఎఫ్ సినిమాతో హీరోయిన్‌గా బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది శ్రీనిధి శెట్టి. తెలుగులో నానితో హిట్ 3లో కలిసి నటించింది. ఈ భామ ప్రస్తుతం సిద్ధుజొన్నలగడ్డతో రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా సినిమాలో నటిస్తుంది. ఈ మూవీ అక్టోబర్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది శ్రీనిధిశెట్టి. చిట్ చాట్ సెషన్‌లో శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ.. కేజీఎఫ్, హిట్ 3 లాంటి వయొలెన్స్, రక్తపాతం చుట్టూ తిరిగే సినిమాల తర్వాత సున్నిత భావోద్వేగాలతో సాగే సినిమా ఇది. ఈ మూవీ నాకు ఉత్తేజాన్ని కలిగించే మార్పులాంటిది. ఈ చిత్రాన్ని ప్రతీ ఒక్కరూ ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానంది. తెలుసు కదా ప్రేమ, ఎమోషన్, నవ్వులు, అందమైన పాటలతో సాగే కమర్షియల్ సినిమా. ఈ సినిమా చూసిన తర్వాత మూవీ లవర్స్ ఒక అందమైన రొమాంటిక్ డ్రామాను చూసినట్టు ఫీల్ అవుతారంది శ్రీనిధి శెట్టి . సినిమాకు పనిచేయడం గురించి మాట్లాడుతూ.. నాకు డైరెక్టర్ నీరజ కోన, సిద్ధు, రాశీ ఖన్నాతో కలిసి నటించే అద్భుతమైన సమయం దొరికింది. నీరజ కోన చాలా సపోర్ట్‌గా నిలిచే వ్యక్తి. ప్రేక్షకులు ఖచ్చితంగా సిద్ధు పాత్రతో ప్రేమలో పడిపోతారు. అతడికి ప్రతీ విభాగంలో అద్భుతమైన ప్రావీణ్యం ఉంది. రాశీఖన్నా చాలా క్రమశిక్షణతో ఉండే వ్యక్తి అని చెప్పుకొచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి పనిచేయడం గొప్పగా భావిస్తున్నానంది. సినిమాల పట్ల ఎంతో ప్యాషన్ ఉన్న నిర్మాతలతో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానంది శ్రీనిధిశెట్టి.

# అదే తప్పు చేస్తున్న శ్రీలీల



శ్రీ లీల.. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ గా పేరు సొంతం చేసుకున్న ఈమె.. ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది. వరుస అవకాశాలు అయితే వస్తున్నాయి కానీ సక్సెస్ రేట్ మాత్రం నిల్ అని చెప్పడంలో సందేహం లేదు. సాధారణంగా ఒకసారి దెబ్బతిన్న తర్వాత మరొకసారి కచ్చితంగా ఎవరైనా సరే కళ్ళు తెరుచుకుంటారు. కానీ శ్రీ లీలా మాత్రం మళ్లీ అదే తప్పు చేస్తూ అభిమానులను టెన్షన్లో పెట్టేసింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం..

కే రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో పెళ్లి సంద%ఐ% అనే సినిమాతో హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమైంది శ్రీ లీల.. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే ధమాకా సినిమాతో బ్లాక్ మాస్టర్ విజయాన్ని అందుకొని.. స్టార్ హీరోయిన్గా పేరు సొంతం చేసుకుంది. ఎంత వేగంగా అయితే స్టార్ స్టేటస్ లభించిందో.. అంతే స్పీడుగా బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ సినిమాలు ఆమె ఖాతాలో పడ్డాయి. దీంతో శ్రీ లీల స్టోరీ సెలక్షన్ మీద, ఆమె యాక్టింగ్ మీద , క్యారెక్టర్ మీద పలు రకాల సెటైర్లు కూడా వినిపించాయి. ధమాకా సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈమెకు వరుసగా అవకాశాలు తలుపుతట్టాయి. అలా రామ్ పోతినేని తో స్కంద, బాలకృష్ణ హీరోగా నటించిన భగవంతు కేసరి సినిమాలో బాలయ్యకు కూతురుగా, మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ తో ఆదికేశవ, నితిన్ తో ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, మహేష్ బాబుతో గుంటూరు కారం, గాలి కిరీటి రెడ్డితో జూనియర్ ఇలా దాదాపు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఇందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం సినిమాలు మంచి విజయాన్ని అందుకున్నా.. ఈమె కెరియర్ కి పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదు. చివరిగా వచ్చిన జూనియర్ సినిమాతో నైనా సక్సెస్ అందుకుంటుంది అని అభిమానులు ఎంతగానో ఎదురు చూశారు. ఇందులో 'వైరల్ వయ్యారి' పాట ఈమె నటనను ఊహించని రేంజ్ కు తీసుకెళ్లింది. కానీ ఈ సినిమా కూడా పెద్దగా ఈమెకు వర్కౌట్ కాలేదు. పైగా పుష్ప 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. ఇప్పుడేమో రవితేజ తో మాస్ జాతర అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. కానీ ఈ సినిమా హడావిడి కూడా పెద్దగా కనిపించడం లేదు.

# మీతో స్క్రీన్ షేర్ చేసుకోవడం అదృష్టం

## బిగిబి అమితాబ్‌కు బర్త్‌డే విషెస్ చెప్పిన ప్రభాస్



బాలీవుడ్ సూపర్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ అక్టోబర్ 11న అంటే..శనివారం 83వ ఏడాదిలోకి అడుగు పెట్టారు. ఈ సందర్భంగా అతడికి సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుఉన్నాయి. టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బిగ్ బీకి బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ పోస్టులో 'మీకు దగ్గర ఉండి మీ వర్క్‌ను చూడడం, మీతో కలిసి స్క్రీన్ పంచుకోవడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.. మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలి అంటూ రెబల్ స్టార్ ప్రభాస్ విషెస్ చేశారు. ఇక, వీరిద్దరి కాంబినేషన్‌లో గతేడాది విడుదలైన 'కల్కి 2898 ఏడీ' థియేటర్లలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, ప్రభాస్ భైరవగా నటించారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు కొనసాగుతున్నాయి. అయితే, ప్రస్తుతం 'కల్కి2'కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటికే దీపిక పదుకొణెను వైజంతి మూవీస్ తొలగించిన విషయం తెలిసిందే. దీంతో కల్కి2 సీక్వెల్‌లో ఆమె పాత్రను ఎవరు పోషిస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ పాత్రలో బాలీవుడ్ క్వీన్ అలియా భట్ నటించనున్నట్లు న్యూస్ వస్తుంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన కోసం అభిమానులు వేచి చూస్తున్నారు.

# ఓ భారీ సినిమా కోసం కష్టపడుతున్నా

## అల్లుతో సినిమాపై అట్లీ కామెంట్స్



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా గురించి అట్లీ ఓ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రేక్షకులు ఆశ్చర్యపోయే ప్రపంచాన్ని సృష్టించనున్నట్లు తెలిపారు. తాజాగా బెంగళూర్‌లో జరిగిన పికిల్‌బాల్ టోర్నమెంట్‌కు అట్లీ అతిథిగా హాజరయ్యారు. ఇందులో ఈ మూవీ గురించి మాట్లాడారు. 'ఏదైనా ఒక్క ఆలోచనతోనే ప్రారంభమవుతుంది. ఈ సినిమాతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి మేం ప్రయత్నిస్తున్నాం. ఆడియన్స్ ఆశ్చర్యపోయేలా కొత్త ప్రపంచాన్ని సృష్టించనున్నాం. దేవుడు మా ప్రయాణంలో ప్రతి అడుగులోనూ తోడున్నాడు. ఆయన దయ వల్ల అంతా మేం అనుకున్నట్లే జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంత భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించడం రిస్క్‌గా అనుకోవడం లేదు. నేను దీన్ని ఎంజాయ్ చేస్తున్నా మరి కొన్ని నెలల్లో మీరు దీన్ని ఆస్వాదిస్తారని అట్లీ తెలిపారు. ఇక తాజాగా వచ్చిన 'కాంతార చాప్టర్ 1'పై అట్లీ ప్రశంసలు కురిపించారు. అదో అద్భుతమన్నారు. 'కాంతార 1'ను నేను మొదటి రోజు చూశాను. విదేశాల్లో ఉండడంతో థియేటర్‌కు వెళ్లడం కోసం దాదాపు రెండున్నర గంటలు డ్రైవ్ చేసుకుంటూ వెళ్లాను. సినిమా చూడగానే రిషబ్‌కు ఫోన్ చేసి అభినందించా. నేను చాలా గౌరవించే వ్యక్తుల్లో రిషబ్ ఒకరు. నాకు మంచి స్నేహితుడు. ఇలాంటి సినిమాను రూపొందించడం ఎంత కష్టమో ఒక దర్శకుడిగా నాకు తెలుసు. రిషబ్ ఎంతోమందికి స్ఫూర్తి. ఆయన ఈ సినిమాతో మరో జాతీయ అవార్డు గెలుచుకోవాలని ఆశిస్తున్నానని అట్లీ తెలిపారు.

Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
12 అక్టోబర్ 2025


# చిత్తూరులో మెగా ఉచిత వైద్య శిబిరం

- కార్పొరేట్ వైద్య నిపుణులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహణ.., ఉచిత మందుల పంపిణీ
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ
- ప్రతి 3 లేదా 6 నెలలకు ఒక సారి వైద్య శిబిరం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం కృషి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్ 11 :** పేదలకు కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించడం జరిగిందని చిత్తూరు ఎం పి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు పట్టణం పి వి కే ఎన్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, చూడా చైర్మన్ కటారి హేమలత, నగర డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, జడ్పీసీఈవోరవికుమార్,అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ గారు, జిల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం పి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు పట్టణంలో జిల్లా యంత్రాంగం కృషితో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకునే స్థితిలో లేని పేద వారికి మెరుగైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. శిబిరంలో రెయిన్ బో, ఐ ఫౌండేషన్, అరవింద్ ఐ ఆసుపత్రుల లాంటి కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు ద్వారా వైద్యం అందించడంతో పాటు మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాల్లో ఆర్థోపెడీషియన్, న్యూరాలజిస్ట్ లు, ల్యాబ్ డయోగ్నసిస్ట్ లు, గైనకాలజిస్ట్ లు, కంటికి సంబంధించిన వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు, కార్డియాలజిస్ట్ లు, ఈసీజీ, అల్ట్రా సౌండ్ టెక్నీషియన్ లు పాల్గొన్నారన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా బెంగళూరు, హైదరాబాద్ నగరాల నుండి వచ్చిన కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరం ఏర్పాటులో జిల్లా యంత్రాంగం నుండి డి ఎం అండ్ హెచ్ ఓ, డి ఆర్ డి ఏ, డ్వామా పి డి లు, చిత్తూరు ఆర్డిఓ లు కృషి చేశారన్నారు. చిత్తూరు పట్టణం పరిసరాల ప్రాంతాల నుండి సుమారు 4 వేల మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని ఆశిస్తున్నామన్నారు. కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా గుండె, నరాలు, కంటి సమస్యలతో పాటు బి పి, షుగర్ లాంటి సమస్యలకు ఉచిత వైద్యం అందించడం తో పాటు ఉచితంగా మందుల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు 3 లేదా 6 నెలలకు ఒక సారి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోడీఎంహెచ్వో,సుధారాణి, డి సి హెచ్ ఎస్ పద్మాంజలి, మున్సిపల్ కమిషనర్, నరసింహ ప్రసాద్, ఇతర వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు



- ఘనంగా శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారికి జన్మదిన వేడుకలు జరిగాయి

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** సమకాలిన రాజకీయాలకు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదర్శప్రాయుడని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు శనివారం మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 75వ జన్మదిన వేడుకలను స్థానిక బస్టాండ్లో ఘనంగా నిర్వహించారు సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ శెట్టి పవన్ రాయల్ హరీష్ రాయల్ కళ్యాణ్ భరత్ రామ్ కి మంజునాథ నున్న భాస్కర ల ఆధ్వర్యంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పెద్దిరెడ్డి ప్రసంగిస్తూ పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడుగు పెట్టినప్పటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు సిమెంట్ రోడ్లు గ్రామానికి రహదారులు పేదలకు పక్కా గృహాలు మంచినీటి సమస్య తీర్చే గా అనేక చర్యలు చేసినట్లు ఆయన వివరించారు అక్రమంగా మిథున్ రెడ్డిని లిక్కర్ కేసులో ఇరికించారని అయితే ఇటీవల మొలకలచెరువులో నకిలీ మద్యం తయారు చేసే కేంద్రాన్ని పట్టుకోవడం అందరికీ తెలుసు అన్నారు ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టే నకిలీ మద్యం తయారు చేస్తున్నప్పటికీ చూసి చూడనట్లు రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యవహరించడం పట్ల సర్వత్ర నిరసనలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయన్నారు నకిలీ మద్యం తయారీదారుల నుంచి ముడుపులు తీసుకున్నట్లుగా అందరిలో అనుమానం ఉందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లో ఇందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు మాజీ ముఖ్యమంత్రి మరల వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు అదే విధంగా కొలింపల్లి క్రాస్ లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచబెట్టారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అంజిబాబు రుక్మిణమ్మ జంగాలపల్లి రమణ కొత్తకోట షఫీ మిద్దింటి శంకరనారాయణ నరసింహులు యాదవ్ బ్యాంకు రెడ్డప్ప వెంకటరెడ్డి శ్రీరాములు అల్తాఫ్ కృష్ణారెడ్డి సుబ్రమణ్యం రాజు పుంగనూరు నియోజకవర్గ ఎస్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు అనుప్రియ యశోద మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# దళితులు ఐక్యమత్యంగా ఉండాలి

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటన పై సంఘీభావం తెలిపేందుకు దేవళం పేటలో పర్యటించిన రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత
- ఘన స్వాగతం పలికిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ థామస్, మురళీ మోహన్,



**నేటి సాక్షి తిరుపతి బాదూరు బాల వెదురు కుప్పం :** వెదురుకుప్పం మండలం, దేవలంపేటలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన ఘటన పై సంఘీభావం తెలిపేందుకు దేవళం పేటకు చేరుకున్న రాష్ట్ర హోం శాఖ మంత్రి అనితకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ థామస్, మురళీ మోహన్, మడకశిర M.S రాజు, సూళ్లూరుపేట నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే గాంధీ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సి ఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, గంగాధర నెల్లూరు తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో హోం శాఖ మంత్రి అనిత, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ థామస్, మురళీ మోహన్ మాట్లాడుతూ.. దేన్నైనా అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడంలో వైకాపాకు సాటి ఎవరూ లేరని దుయ్యబట్టారు. అందరివాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని.., ప్రపంచ మేధావిగా ప్రఖ్యాతిగాంచిన ఆ మహనీయుని విగ్రహానికి నిప్పు పెట్టి. రాజకీయం చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులను తప్పుదారి పట్టించి, రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారన్నారు.జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతో వ్యవహరించి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేసు ను ఛేధించిందని పోలీసుశాఖను అభినందించారు. ప్రభుత్వం పట్ల పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక , ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దళితుల ఐక్యమత్యంగా ఉండాలని సూచించారు.రాజకీయ ముసుగులో కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టాలని వారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనా దక్షతలో విద్రోహ చర్యలకు పాల్పడే వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని వారు హెచ్చరించారు.

## సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :** (అక్టోబర్ 11):సీఎం సహాయ నిది నిరుపేదల పాలిట వరం,బీద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పట్టణానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,అడువాల లక్ష్మణ్,బాలే శంకర్,తాజా మాజీ కౌన్సిలర్ లు,పట్టణ నాయకులు,యూత్ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధికి చేనేత ప్రదర్శన వేదికగా మారాలి.

సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ మైత్రిపురం మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత హస్తకళా ప్రదర్శన%-%అమ్మకాలను మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంట్లో నుండే వ్యాపారం చేసుకునే మహిళలకు, స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి ఈ వేదిక గొప్ప అవకాశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మైత్రిపురం మహిళా మండలి సభ్యులు భారీగా హాజరైన మహిళ సోదరీమణులు.

## "శ్రీ అలంకార్ బోటిక్"ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట సింహపురి కాలనీ విజయచౌక్ వద్ద స్వప్న, పద్మ, సౌజన్య నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అలంకార్ బోటిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ముందుకు రావడం సమాజానికి ఆదర్శప్రాయమని, మహిళా ప్రాధాన్యత కలిగిన వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, న్ ఎం సి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, 1వ డివిజన్ జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, అలాగే కాలనీ అసోసియేషన్ సభ్యులు నరసింహారెడ్డి, రామ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
10
ఆదివారం
12 అక్టోబర్ 2025

# నేడు యద్దనపూడిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** యద్దనపూడి మండల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని,పర్చూరు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్తంగా, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తుమన్నారు. కంటి పరీక్షలతో పాటు బిపి, షుగర్, రక్త పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించనున్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఉచిత శస్త్రచికిత్సలు అందించనున్నట్లు తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, తాగునీరు, భోజనం వసతి ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు.

# ఉపాధి హామీ శ్రామికులు ఈకేవైసీ నమోదు చేసుకోవాలి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** మండల పరిధిలో ఉన్న ఉపాధి హామీ శ్రామికులకు అందరూ ఈకేవైసీ చేయాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం పంచాయతీ ఎంవి రాజుపాలెం లో జరుగుతున్న ఈ కేవైసీ కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూలీలు అనే మాటను తొలగించి శ్రామికులు అనే మాటగా మార్చిందన్నారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న శ్రామికులందరికీ తప్పనిసరిగా ఈకేవైసీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిబంధన విధించిందన్నారు. దాని ద్వారా నిధుల దుర్వినియోగం కాకుండా అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు పాల్గొన్నారు.

# చికోటి ప్రవీణ్‌ను కలిసిన షాపూర్ నగర్ శివ మిత్రులు

**స్నేహం లో రాజీ ఉండకూడదని సందేశం ఇచ్చిన చికోటి ప్రవీణ్**



**నేటి సాక్షి )అక్టోబర్ 11 :** దసరా, దీపావళి పర్వదినాల సందర్భంగా షాపూర్ నగర్ శివ మిత్రులు ప్రముఖ సామాజిక కార్యకర్త చికోటి ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తిరుమల లడ్డు అందజేస్తూ పండగ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ సందర్భంగా చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ "స్నేహం అనేది జీవితంలో అత్యంత విలువైన బంధం. ఆ బంధంలో ఎప్పుడూ రాజీ పడకూడదు. నిజమైన స్నేహం అంటే పరస్పర గౌరవం, నమ్మకం, విశ్వాసం మీద నిలదొక్కుకోవాలి" అని పేర్కొన్నారు.ఆయన స్నేహితులు మాట్లాడుతూ "ప్రవీణ్ ఎల్లప్పుడూ సమాజంలో సానుకూల ఆలోచనలకు ప్రేరణగా నిలుస్తారు. ప్రతి పండుగను స్నేహం, ఐక్యత, ఆనందంతో జరుపుకోవాలన్న ఆయన సందేశం అందరికీ ఆదర్శం" అని అన్నారు. ఈ సందర్భంగా షాపూర్ శివ మిత్రులు చికోటి ప్రవీణ్‌తో కలిసి దసరా ,దీపావళి పర్వదినాల శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంటీ కరప్షన్ కోర్డినేటర్ అనుగుల శివ కుమార్ బాలాజీ (సురారాం శ్రీ బాలాజీ మోటార్స్), విక్కీ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# 14న తెలంగాణ బంద్- బీసీ సంఘాల పిలుపు

**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** తెలంగాణలో బీసీ కులాల హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 14వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా బంద్ విజయవంతం చేయాలని కోరుతూ కోరుట్ల పట్టణంలో బీసీ సంఘాల నాయకులు శనివారం సమావేశం నిర్వహించారు.ఐలాపూర్ రోడ్డులోని శ్రీ పెద్దమ్మ దేవాలయం ప్రాంగణంలో "జాతీయ బీసీ సంక్షేమ సంఘం" పట్టణ అధ్యక్షులు బాలె అజయ్ మరియు డివిజన్ జర్నల్ సెక్రటరీ తుపాకుల బాజన్న ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ-9 ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించడం ఆనందమని, కానీ కొందరి వ్యతిరేక పిటిషన్ కారణంగా హైకోర్టు ఆ జిఓ పై స్టే విధించడం బాధాకరమని తెలిపారు. బీసీ జనాభా రాష్ట్రంలో సుమారు 57 శాతం ఉన్నప్పటికీ, ఇలాంటి అడ్డంకులు హక్కుల అమలుకు ప్రతిబంధకంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, హైకోర్టు తీర్పుపై తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ఈ నెల 14 నీ



రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌ను విజయవంతం చేయాలని, కోరుట్ల డివిజన్ బీసీ సంఘాల సమాఖ్య నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు నల్ల వెంకటేశ్వర్లు, బొమ్మిల శంకర్, ఆకుల శ్రీనివాస్, బాలె మహేష్, వెంకట్ రెడ్డి భార్గవ్, జిల్లా మమతతో పాటు నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ముత్యాల నాగరాజు, మేర సంఘం అధ్యక్షుడు గట్ల నరేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు తుపాకుల బాజన్న, నాయి బ్రాహ్మణ ఉపాధ్యక్షుడు కోరుట్ల రాజేంద్రప్రసాద్, రాచకొండ నరేష్, పద్మశాలి యువజన సంఘం జక్కుల ప్రవీణ్, మేదరి సంఘం ములుమూరి చంద్రమోహన్, వంజరి సంఘం బొతుకం ఆనంద్ లు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న రెండు జాతీయ పార్టీలు



- **బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి**

**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి అక్టోబర్ 11:** బీసీలను మోసం చేస్తున్న రెండు జాతీయ పార్టీలు.అంటూ నల్లబెల్లి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి మాట్లాడుతూ. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, తక్షణమే రాజీనామా చేయాలని బీసీలను మోసం చేస్తున్న రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్ బిజెపి రాజ్యాంగ బద్ధంగా బీసీలకు 42 శాతం రాజకీయ, విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లులు ఆర్డిన్సులు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉండగా కాంగ్రెస్ పార్టీ మోస పూరితంగా జీవో నెంబర్ 9 విడుదల చేసి నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా మోసం చేసిందన్నారు.పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ మాట్లాడుతూ.హైకోర్టు, సుప్రీంకోర్టులో జీవో నెంబర్ 9 నిలబడదని తెలిసి కూడా ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ ఇచ్చి బీసీలకు అవమానించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బిజెపి రెండు జాతీయ పార్టీలు పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్ ప్రకారం రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కల్పించాలి.55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటుపడిందా చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాట పెట్టండి కలిసి రావడానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సిద్ధం.రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపండి మీకు మీ పార్టీ బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42 శాతం పెంపు విషయంపై ఢిల్లీలో కొట్లాడండి పార్లమెంటులో చట్టం చేయించి షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చండి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిలపక్షాలను భాగస్వామ్యం చేయండి ఢిల్లీ వేదికగా పోరాటం చేయండి, ఉద్యమ పార్టీగా బిఆర్ఎస్ పార్టీ కూడా కలిసి రావడానికి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, మాజీ సర్పంచులు గోనె రాంబాబు, లావుడ్య తిరుపతి, ఊరటి అమరేందర్, గూబ రాజు,గుగులోతు రాము,మాజీ ఎంపీటీసీ లు నూటెంకి సూరయ్య, సపావత్ దేవ్, గూగులోతు గోల్య,నాగెల్లి ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ఉక్కు పాదం

- **డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబు**
- **ప్రమాదాల నియంత్రణ కొరకు పరిశ్రమలు కట్టుబడి ఉండాలి.**
- **ప్రతి కార్మికుని ప్రాణం ఎంతో విలువైంది.**
- **కాపాడాల్సిన బాధ్యత యాజమాన్యాలదే.**




**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 :** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) ఆధ్వర్యంలో పలు పరిశ్రమల ఉద్యోగులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పరిశ్రమలో ప్రతి కార్మికుడు భద్రత పట్ల శిక్షణ పొందేటట్లు యాజమాన్యం శిక్షణ తరగతులు నిర్వహించాలని ఈ తరగతుల వల్ల ప్రమాదాల నివారణ చాలావరకు తగ్గుతుందని ఆయన అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే నివేదికలు ముఖ్యం కాదని అన్నారు. ప్రతి పరిశ్రమ జీరో ప్రమాదాల స్థాయికి చేరినప్పుడే పరిశ్రమ 100% అభివృద్ధి సాధించినట్లు అవుతుందని ఆయన అన్నారు. భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని వారిపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన హెచ్చరించారు. ఉద్యోగుల శిక్షణ కొరకు కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ఇంటర్నెట్లో భద్రత ప్రమాణాలపై విషయాలు తెలుసుకొని సైతం క్రింది స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వచ్చని ఆయన అన్నారు.కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వారిని అభినందించారు.

**కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు తపస్ సాహ మాట్లాడుతూ .....**

నాడు చిన్న వాట్సాప్ గ్రూప్ గా ప్రారంభమైన ఈ సంస్థ నేడు వేల మందితో నడుస్తుందని నిత్యం పరిశ్రమలలో ఎదుర్కొనే సమస్యల పట్ల శిక్షణ తరగతులు నిర్వహిస్తూ పారిశ్రామిక రంగాలలో చేసే ప్రతి ఉద్యోగులకు శిక్షణ లభించే విధంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. యాజమాన్యం భద్రత ప్రమాణాల విషయాలలో పూర్తిగా సహకరిస్తున్నాయని ఆయన అన్నారు. చిన్న చిన్న ఉద్యోగులతో ప్రారంభమైన ఈ సంస్థ చేసే ప్రతి శిక్షణా కార్యక్రమం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోభిందో %ఌ% ఆపిటోరియా ఫార్మా ఈ హెచ్ ఎస్ జనరల్ మేనేజర్ అమర్ కూడాలే, బిఎస్%ఌ% బి సేఫ్టీ సిస్టమ్స్ చెన్నై రాష్ట్ర అధ్యక్షుడు బి జయ, శంకర్, గ్రాన్యూవల్స్ ఇండియా లిమిటెడ్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ మెట్లపల్లి శ్రీనివాస్,3ఎం జనరల్ మేనేజర్ ఏ సందీప్ కుమార్, వియాష్ లైఫ్ సెన్స్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాంసన్, మరియు కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) సభ్యులు ఏ సూర్య ప్రకాష్, ఈ తిరుపతి,పి రామకృష్ణ, చంద్రకాంత్, జి జగదీష్, ఏ మురళీకృష్ణ, హరిబుకియ, తోపాటు సుమారు 72 పరిశ్రమల ప్రతినిధులు ఈ ఒకరోజు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వల్ల పరిశ్రమలలో క్రింది స్థాయి వారికి తెలియజేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

# మైనారిటీ యువతికి చికిత్స కోసం ఆర్థిక సహాయం



- **మైనారిటీ యువతికి చికిత్స కోసం సిఎంఆర్ఎఫ్ LOC ద్వారా సహాయం చేసిన గౌ. బొంగునూరి కిషోర్ రెడ్డి**

**నేటి సాక్షి :** కుత్బుల్లాపూర్నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చిగా గిల్లాపూర్ గ్రామంలో నివసిస్తున్న మైనారిటీ యువతికి ఇటీవల మెదడులో రక్తం గడ్డకట్టే సమస్య (బ్లడ్ క్లాట్) తలెత్తింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో వైద్యం అందించడం కష్టంగా మారింది.ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరవనీయ బొంగునూరి కిషోర్ రెడ్డి తక్షణమే స్పందించారు. బాధిత యువతికి సిఎంఆర్ఎఫ్ CMRF ( ఎల్. ఓ. సి) ద్వారా అవసరమైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. చికిత్స విజయవంతంగా పూర్తయ్యి, యువతి ప్రస్తుతం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవడంతో, గౌ. కిషోర్ రెడ్డి స్వయంగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆమె కుటుంబాన్నికి ధైర్యం చెప్పడంతో పాటు, ₹10,000 ఆర్థిక సహాయం కూడా అందించారు. ప్రజల బాధలో భాగస్వాములవుతున్న ఆయన ఉదారత, సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి ,కుత్బుల్లాపూర్ మండల్ ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండల్ సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ , శ్రీశైలం ముదిరాజ్, దొంతి మహేష్ ముదిరాజ్, క్రిష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
12 అక్టోబర్ 2025


# మెరుగైన విద్యావ్యవస్థే లక్ష్యంగా ప్రతీ ఏటా డీఎస్సీ

- లోకేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా మెగా డీఎస్సీ పూర్తి
- 356 మందికి ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి
- రూ.15.58 లక్షలతో ఏర్పాటు చేసిన కెమిస్ట్రీ ల్యాబ్ ను ప్రారంభం
- రూ.65 లక్షలతో నూతనంగా సిసి రోడ్లు ఏర్పాటు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (అద్దంకి) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఇప్పటికే మెగా డీఎస్సీని విజయవంతంగా నిర్వహించామని అన్నారు. త్వరలోనే ఎంపికైన అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో సేవలందిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల విద్యార్థులతో పోటీ పడుతున్నారని స్పష్టం చేశారు. విద్యార్థులకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు జరిగిన రాజకీయ వాతావరణానికి దూరంగా చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా ఏ కార్యక్రమంలో కూడా రాజకీయ నాయకులు ఫోటోలు, పార్టీ గుర్తులు, రంగులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంతో పోల్చితే ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్ల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. శనివారం నాడు అద్దంకి నియోజకవర్గంలోని జె.పంగులూరు మండలం కొండమంజులూరు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన 356 విద్యార్థులకు సైకిళ్ల ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన డైనింగ్ హాలును మంత్రి ప్రారంభించారు. అంతేగాకుండా రూ.15.58 లక్షలతో ఏర్పాటు చేసిన కెమిస్ట్రీ ల్యాబ్ ను ప్రారంభించారు. ముందుగా గ్రామంలో రూ.65 లక్షలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజ్ కాలువలను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. కొండమంజులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో 57 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, ఎల్వోసీలను మంత్రి గొట్టిపాటి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పీ4 పథకంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పీ4 ద్వారా సమాజానికి సేవ చేసే చక్కటి అవకాశం లభిస్తుందని తెలిపారు. అనంతరం గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీల రూపంలో వచ్చిన ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.

# హెచ్ఆర్ఏ పెంపు పై కలెక్టర్ కు ధన్యవాదాలు



- హెచ్ఆర్ఏ పెంపు పై కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపిన PRTU జిల్లా శాఖ

**నేటి సాక్షి (కరీంనగర్) :** PRC 2020 ప్రకారం కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ కార్పొరేషన్ పరిధి నుండి ఎనిమిది కిలోమీటర్ల పెరిఫెరి గ్రామాలను నోటిఫికేషన్ గెజిట్ విడుదల చేయాల్సిందిగా గౌరవ కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి గారికి పి ఆర్ టి యు టి ఎస్ కరీంనగర్ జిల్లా శాఖ చేసిన ప్రాతినిధ్యం మేరకు సుమారు 18 నెలల పాటు జిల్లా శాఖ నిర్విరామ కృషి అందరి అధికారుల సహాయ సహకారాలతో 26 .9. 2025 రోజున గౌరవ కలెక్టర్ గారు మున్సిపాలిటీ నుండి 8 కిలోమీటర్ల లోపు ఉన్న 21 గ్రామాలకు 17% హెచ్ఆర్ఏ వర్తిస్తుందని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఈ ఉత్తర్వులు వెలువడానికి మాకు సహకరించిన ఆర్ అండ్ బి అధికారులకు సిపిఓ గారికి మరియు వారి సిబ్బందికి కలెక్టరేట్ అధికారులు మాధవి మేడం గారికి మరియు వారి సిబ్బందికి మాకు అత్యున్నత సహకారం అందించిన సుధాకర్ గారికి మరియు కాళీ చరణ్ గారికి అలాగే సోదర సంఘ బాధ్యులు అయిన PETA వంతడుపుల శ్రీనివాస్ గారికి గెజిటెడ్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నలుమాసు సుదర్శనము గారికి మాకు వెన్నంటి ఉండి అన్ని రకాల సహాయ సహకారాలు అందించిన 16 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు PRTU TS కరీంనగర్ జిల్లాశాఖ రెఫరెన్స్ తో ఉత్తర్వులు ఇచ్చిన గౌరవ కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి గారికి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి మర్రి జైపాల్ రెడ్డిలు జిల్లా శాఖ పక్షాన ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు

# సమకాలిన రాజకీయాలకు ఆదర్శం పెద్దిరెడ్డి

- సమకాలిన రాజకీయాలకు ఆదర్శం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** సమకాలిన రాజకీయాలకు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదర్శప్రాయుడని రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు శనివారం మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 75వ జన్మదిన వేడుకలను స్థానిక బస్టాండ్లో ఘనంగా నిర్వహించారు సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ శెట్టి పవన్ రాయల్ హరీష్ రాయల్ కళ్యాణ్ భరత్ రామ్ కి మంజునాథ నున్న భాస్కర ల ఆధ్వర్యంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి పెద్దిరెడ్డి ప్రసంగిస్తూ పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడుగు పెట్టినప్పటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని గుర్తు చేశారు సిమెంట్ రోడ్లు గ్రామ గ్రామానికి రహదారులు పేదలకు పక్కా గృహాలు మంచినీటి సమస్య తీర్చే గా అనేక చర్యలు చేసినట్లు ఆయన వివరించారు అక్రమంగా మిథున్ రెడ్డిని లిక్కర్ కేసులో ఇరికించారని అయితే ఇటీవల మొలకలచెరువులో నకిలీ మద్యం తయారు చేసే కేంద్రాన్ని పట్టుకోవడం అందరికీ తెలుసు అన్నారు ప్రజల ఆరోగ్యాన్ని చెడగొట్టే నకిలీ మద్యం తయారు చేస్తున్నప్పటికీ చూసి చూడనట్లు రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యవహరించడం పట్ల సర్వత్ర నిరసనలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు నకిలీ మద్యం తయారీదారుల నుంచి ముడుపులు తీసుకున్నట్లుగా అందరిలో అనుమానం ఉందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లో ఇందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు మాజీ ముఖ్యమంత్రి మరల వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు అదే విధంగా కొలింపల్లి క్రాస్ లో మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచబెట్టారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అంజిబాబు రుక్మిణమ్మ జంగాలపల్లి రమణ కొత్తకోట షఫీ మిద్దింటి శంకరనారాయణ నరసింహులు యాదవ్ బ్యాంకు రెడ్డప్ప వెంకటరెడ్డి శ్రీరాములు అల్తాఫ్ కృష్ణారెడ్డి సుబ్రమణ్యం రాజు పుంగనూరు నియోజకవర్గ ఎస్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు అనుప్రియ యశోద మండలంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వైభవోపేతంగా శ్రీ శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రపురం :** మండలంలోని రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వర ఆలయంలో వైభవోపేతంగా ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రోక్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.

# మల్లూరు నరసింహుని సేవలో తివారి



**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచులక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల ఆలయంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎండోమెంట్ సెల్ అధ్యక్షుడు సుదర్శన ప్రసాద్ తివారీ హేమాచల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత దేశం అగ్ర స్థానంలో ఉండాలని బీహార్ శాసనసభ ఎన్నికలలో బిజెపి ఘనవిజయం సాధించాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు ఆద్వర్యంలో జూబ్లీహిల్స్ ఎన్నికలో ఘనవిజయం సాధించాలని ప్రార్థించారు వీరి వెంట బిజెపి ములుగు జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాసరావు బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని బండి సంజయ్ ని బ్రిడ్జి జేపీసీ చైర్మన్ సంపతి ఉదయ్



**నేటి సాక్షి గన్నేరువరం : (బుర్ర అంజయ్య గౌడ్):** అందరికీ ఆమోద యోగ్యమైన యోగ్యమైన మరియు కరీంనగర్ అత్యంత చేరువ అయ్యేలా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మరోసారి అభ్యర్థన కరీంనగర్ జిల్లా కొత్తపెల్లి మండలం లోని చింతకుంట ఎలగందుల గ్రామాలతో పాటు గన్నేరువరం బెజ్జంకి ఇల్లంతకుంట మండలాల మండలాలు వివిధ గ్రామాలు ప్రజలు బ్రిడ్జి నిర్మాణాన్ని బలపరుస్తూ సంతకాలు చేసిన ప్రతులను సంపత్ ఉదయ్ కుమార్ శనివారం నాడు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ గారిని వారి నివాసంలో కలిసి బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ నాలుగు మండలాలకు సంబంధించిన మానేర్ డ్యాం పైన నిర్మించబోవు బ్రిడ్జి నిర్మాణం అందరికీ ఆమోదయోగ్యం అవుతాయని ఈ ప్రాంతం ప్రజలు గుండెల్లో చిరస్థాయి గా నిలిచిపోతారని ఉదయ్ కుమార్ పేర్కొన్నారు

# హస్తినాపురం జెడ్పి రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్సులను నడపండి..

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరిన కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 :** ఎల్బీనగర్ నియోజకవర్గం లోని బి.యన్.రెడ్డి నగర్ చౌరస్తా నుండి హస్తినాపురం జెడ్పి రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్సులను నడిపే విధంగా కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు శనివారం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి 277 నెంబర్ బస్సును జెడ్పి రోడ్డు రూట్లో నడపాలని కోరిన వెంటనే సంబంధిత అధికారులను బస్సును నడిపే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు సానుకూలంగా స్పందించినందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలు తెలిపారు జెడ్పి రోడ్డు నుండి బస్సు సౌకర్యం లేక అనేక కాలనీల వాసులు విద్యార్థులు ఉద్యోగులు వివిధ పనులపై మంది జడ్పీ రోడ్డు కుండా పనిస్తూ ఉంటారు బస్సు లేక వెళ్లేవారు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు అందుకు మంత్రిని కలిసి విన్నవించినట్లు తెలిపారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# తెలంగాణ లో బీసీల పట్ల ప్రేమలేని బిజెపి కేంద్ర ప్రభుత్వం

- జిల్లా కేంద్రంలో అమర వీరుల స్తూపం వద్ద సిపిఎం పార్టీ నిరసన
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్.



**నేటి సాక్షి వికారాబాద్ :** రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిన ఆమోదించని కేంద్ర ప్రభుత్వం.రాష్ట్ర గవర్నర్ చేత కూడా ఆమోదం పొందకుండా అడ్డుకున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి. లేదా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి 42% రిజర్వేషన్లు ప్రకటించ చేయాలి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇవ్వడానికి సిద్ధంగా కాకపోవడం సిగ్గుచేటు ఇప్పటికైనా రాష్ట్ర బిజెపి నాయకత్వం రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర బిజెపి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఒప్పించాలని లేకపోతే ఈ రాష్ట్ర బీసీల అందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ని లేకుండా చేస్తే తప్ప 42 శాతం రిజర్వేషన్లు బీసీలు సాధించుకునే పరిస్థితి లేదనేది అర్థమైంది. కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే దిశగా బీసీలు రోడ్ల మీదకు వచ్చి పోరాటం చేయాల్సిన పరిస్థితిని కేంద్ర బిజెపి ప్రభుత్వం కల్పించింది కాబట్టి పోరాటం ద్వారా బీసీ రిజర్వేషన్లు సాధించుకోవాలి. రెండవది కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ద్వారా న్యాయపరమైన పద్ధతిలో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు చూడాలిఅన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వికారాబాద్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుదర్శన్, సతీష్, నవీన్ కుమార్ నాయకులు మహమ్మద్ అగ్బార్ గోపాల్ శ్రీనివాస్ మహేందర్ గోపాల్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యూపీఐ పేమెంట్స్‌లో మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** ఎవరైనా దుకాణాలు, షాపుల వద్ద వస్తువులు కొనుగోలు చేసి నగదు చెల్లిస్తామని మీ ఫోన్ లేదా మీ యూపీఐ పిన్ అడుగుతున్నారంటే వారు మోసం చేస్తున్నారని గ్రహించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రజలను హెచ్చరించారు. నేషనల్ సైబర్ సెక్యూరిటీ అవగాహన క్యాంపెయిన్‌లో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ గారు యూపీఐ పేమెంట్స్‌లో జరిగే మోసాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ I4C (Indian Cyber Crime Coordination Centre) వారు అక్టోబర్ నెలను సైబర్ నేరాల అవగాహన మాసంగా ప్రకటించినందున దానిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతోందని చెప్పారు. ఈ రోజు ప్రత్యేకంగా యూపీఐ పేమెంట్స్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల గురించి ప్రజలు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ అధికారులు తమ పరిధిలోని మార్కెట్లలో, వ్యాపార సముదాయాల్లో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.దుకాణదారులు అపరిచిత వ్యక్తులకు యూపీఐ పిన్ నమోదు సంఖ్య చెప్పవద్దని, యూపీఐ మోసాల పట్ల విజ్ఞతతో ఉండాలని ఎస్పీ గారు సూచించారు. ఒక్కసారి సైబర్ నేరస్తుల వలలో పడితే పోయిన డబ్బులను తిరిగి పొందడం చాలా కష్టం కాబట్టి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. టెక్నాలజీ అభివృద్ధితో నగదు బదిలీ చేయడం, ఆన్లైన్ పేమెంట్స్ చేయడం చాలా సులభమైందని చెప్పారు. స్మార్ట్ ఫోన్‌లో పేమెంట్ యాప్‌లను ఉపయోగించి సులబంగా లావాదేవీలు చేస్తున్నారని, లక్షల్లో లావాదేవీలు కూడా క్షణాల్లో జరిగిపోతున్నాయని చెప్పారు. ఎవరైనా తెలియని వ్యక్తులు మీ దుకాణానికి వచ్చి వస్తువులు కొనుగోలు చేసి ఫోన్‌పే, గూగుల్‌పే లేదా ఇతర పేమెంట్ యాప్‌ల ద్వారా నగదు చెల్లిస్తామని మీ మొబైల్ ఫోన్ తీసుకొని, ముందుగా రూ. 1/- పంపి తర్వాత యూపీఐలో మనీ రిక్వెస్ట్ పంపి మీ అకౌంటులోని మొత్తం డబ్బుని దొంగిలిస్తున్నారన్నారు. కావున ఎట్టి పరిస్థితులలోనూ మీ ఫోన్ ఇతరులకు ఇవ్వకూడదు, మీ ఫోన్‌కు వచ్చిన OTP ఇతరులకు చెప్పకూడదని ఎస్పీ హెచ్చరించారు.యూపీఐ పేమెంట్స్ విషయంలో జాగ్రత్త తీసుకోకపోతే సైబర్ నేరస్తుల మోసానికి గురయ్యే అవకాశాలున్నాయని తెలిపారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cyber-crime.gov.in లో ఫిర్యాదు చేయాలన్నారు. మీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

# పత్తి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**నారాయణపేట సీపీఎం...**



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 11 :** నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద మండల పరిధిలోని దామరగిద్ద శివారులో గల రైతుల పొలాలను సిపిఎం బృందం పరిశీలించింది ఇటీవల కాలంలో పత్తి పంట వైరస్ సోకి నష్టపోవడం వల్ల ఆశించిన పంట రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అన్య పరిస్థితిలో లేదని రైతులు సిపిఎం బృంద%శీ% దృష్టికి తీసుకువచ్చారు. ఎకరానికి 20నుండి 25వెయ్యిల రూపాయలు పెట్టుబడి అయినప్పటికీ పంట పూతకాత దశలో అధిక వర్షాలు పడటం వల్ల వైరస్ సోకి ఆశించిన పంట చేతికి రావడం కష్టమైందని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు గోపాల్ మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలు పడడం వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో పత్తి పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి ఎకరానికి 30 వేల రూపాయల పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ స్పందించకపోతే రైతులను కూడా గట్టి ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్ నాయకులు నరసింహ కనకప్ప మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి




- రుయా ఆసుపత్రిలో తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి సిఐటియు డిమాండ్.
- నేటి నుండి రిలే నిరసన దీక్షలు ప్రారంభించిన కార్మికులు.

**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) :** తిరుపతి రుయా ఆసుపత్రిలో దాదాపు 20 ఏళ్ల పైబడి నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను కొత్తగా కాంట్రాక్ట్ తీసుకున్నటువంటి పద్మావతి కంపెనీ కాంట్రాక్టర్ భాస్కర్ నాయుడు టెండర్ తీసుకుని కేవలం వారం రోజులు మాత్రమే అయినది. ఎన్నో ఏళ్ల నుండి పని చేస్తున్నటువంటి కార్మికులను హఠాత్తుగా మీకు 50 సంవత్సరాలు పైబడింది మీరు రేపటి నుంచి పనిలోకి రాకూడదని కార్మికులను అర్ధాంతరంగా పనిలో నుంచి నిలిపివేశాడు. దీనికి నిరసనగా కార్మికులు రుయా ఆసుపత్రి ప్రాంగణంలో నేడు శనివారం ఉదయం సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే వేణుగోపాల్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి సుబ్రమణ్యం, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు పి బుజ్జి, ఎం మాధవ్ ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుయా ఆసుపత్రి రాయలసీమ జిల్లాలోనే తల మాణికంగా ఉన్న అతిపెద్ద ఆసుపత్రి 1260 బెడ్ల సామర్థ్యం గల ఆసుపత్రి 1260 బెడ్లకు దాదాపు 600 మంది పైచిలుకు కార్మికులు అవసరం ఉంటే కేవలం రెండు మూడు వందల మంది కూడా పనిచేసే పరిస్థితులు ఈ ఆస్పత్రిలో లేదు. సమస్యల వలయంలో రుయా ఆసుపత్రి ఉన్నది.సమస్యలు పరిష్కరించాల్సింది పోయి మరికొన్ని సమస్యలు పెంచే విధంగా అక్కడ పరిస్థితులు పరిణామాలు జరుగుతున్నాయని అన్నారు. గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులను అనుభవం కలిగి ఉన్న కార్మికులను పనులు చేయకపోతే పనులలో ఏమైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోమని చెప్పాలి పనిచేయడం లేదంటే తొలగించాలి తప్ప బాగా పనిచేస్తున్నటువంటి కార్మికులను కరోనా సమయంలో ఒక్కొక్క కార్మికుడు కార్మికురాలు 10 వార్డులు 12 వార్డులు శ్రమించి పనిచేసిన అనుభవం కలిగినటువంటి కార్మికులను అర్ధాంతరంగా తొలగించడం చట్ట విరుద్ధం అన్యాయం అని తెలిపారు. కాంట్రాక్టర్ ఏది అనుకుంటే అది చట్టం కాదని కాంట్రాక్టర్ రాసుకున్న ఎం ఓ యు కార్మిక చట్టం కాదని కార్మిక చట్టం ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుడు 60 సంవత్సరాల వరకు పనిచేయచ్చని ఈ విషయాన్ని కాంట్రాక్టర్ తెలుసుకోవాలి ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు ఉంటే ఈ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వయసు 50 సంవత్సరాలు దాటితే పని చేయకూడదని ఏ చట్టంలో ఉందని, ఆ రకంగా ఏ ప్రభుత్వము తీర్మానం చేయలేదని ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న భాస్కర్ నాయుడు తీరు సరైన విధానం కాదని తన వైఖరి మార్చుకొని తొలగించిన 50 మంది కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకొని యధాతథంగా పనుల్లో కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు వి ప్రభాకర్ తొలగించిన కార్మికులు లక్ష్మమ్మ, బి రాణి, వై లక్ష్మమ్మ, ఎస్ బిబి, పి సుబ్రహ్మణ్యం, పి రామ్మూర్తి, కే సుబ్రహ్మణ్యం, పి లక్ష్మీదేవి, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చిత్తనూరు గ్రామ రహదారి చిత్తడి చిత్తడి

**పట్టించుకోని అధికారులు.....**



**నేటి సాక్షి,,నారాయణపేట, అక్టోబర్ 11 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని చిత్తలూరు గ్రామానికి వెళ్లే రహదారి చిత్తడి చిత్తడిగా మారిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని చిత్తనూరు గ్రామ ప్రజలు అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు. చిత్తనూరు గ్రామ స్టేజి నుండి గ్రామంలోకి వెళ్లే రహదారి గుంతల మయంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి చిత్తనూరు గ్రామ స్టేజి నుండి గ్రామంలోకి వెళ్లే రహదారి మరమ్మతులు పనులు చేపట్టాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# వాత్సవ మృతి చెందడం బాధాకరం

**పులివర్తి వినీల్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చంద్రగిరి :** చంద్రగిరి మండలం పరిధిలోని కొటాల పంచాయతీ కొటాల గ్రామానికి చెందిన యువకుడు వాత్సవ తిరుపతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ వారితో కలసి స్వగ్రామం కొటాల వచ్చి వాత్సవ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కోయిల్ సాగర్ కాల్వలలో పెరిగిన గడ్డి....

**పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు....**



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 11 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ ధన్వాడ మండలాల్లోని వివిధ గ్రామాలలో ఉన్న కోయిల్ సాగర్ కాలువల లో విపరీతంగా గడ్డి రైతులు వాపోతున్నారు. కాల్వలను సాగునీరు అడపదడపా అందుతుందని రైతులు వాపోతున్నారు. కాల్వలలో ఉన్న గడ్డి చెత్తాచెదారం అధికారులు తొలగించే ఏర్పాట్లు తీసుకోవాలని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.

# జయరామిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

**మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) కార్వేటి నగరం :** మండలంలోని ఆలతూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు జయరామిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రాజు, రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ చందు రాజు, శీను రెడ్డి, పురంధర్ మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- సిసిఐ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
- ఎకరానికి రూ. యాభై వేల నష్ట పరిహారం చెల్లించాలి
- బిసి రిజర్వేషన్ తో బిసిలకు మోసం
- కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు
- బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ ఛార్జీ ప్రతాప్ రెడ్డి
- అలిరాజ్ పేట లో పత్తి పంటల పరిశీలన



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 11 :** అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అలీరాజ్ రాపేట గ్రామంలో దెబ్బతిన్న పత్తి పంటలను మండల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసంవత్సరం అధిక వర్షాల కారణంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలోనీ జగదేవపూర్ మండలంలో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయానికి అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. సాధారణంగా ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం ఒకటి లేదా రెండు క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదన్నారు. వర్షాల వల్ల పత్తి చెట్లు ఏపుగా పెరిగినా, కాయలు కుళ్లిపోవడంతో రైతులు అయోమయ స్థితిలో ఉన్నట్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద రూ. 50 వేల రూపాయల వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలలో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ లతో బిసిలకు మోసం చేస్తుందని ఆరోపించారు. అమలు కానీ హామీలు ఇచ్చి అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కవిత,మాజీ కో ఆప్షన్ ఏక్ బాల్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా,యాదవ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, జగదేవపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గణేష్,మండల నాయకులు శ్రీను, అలిమ్, వంశి,మహేష్, భాస్కర్, వెంకట చారి, సురేష్, బాల్ రెడ్డి,బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి



## పేట డీస్పీ. ఎన్ లింగయ్య.

**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 11 :**నారాయణపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డీఎస్పీ ఎన్ లింగయ్య డీఎస్పీ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని ఈ సందర్భంగా DSP. గారు మాట్లాడుతులి గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలి. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, గుట్కా, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. సామాజిక అంశాలు అయిన సైబర్ నేరాలు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ పై ముందస్తు భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ శివశంకర్, ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రాముడు, స్టేషన్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు దూదిపూల దుఃఖం-ఎర్రబడిన పత్తి పంటలు

## ఆందోళనలో రైతులు



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 11 :** ఎన్నో అశలతో సాగు చేసిన పత్తి పంటలు అధిక వర్షాలకు ఎర్ర బడ్డాయి. వర్షం నీరు నిలిచి, వైరస్ సోకి తెల్లబంగారం నల్లబడింది. ఎకరానికి కనీసం ఐదు క్వింటాళ్ల పత్తి కూడా రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగదేవపూర్ మండలంలో పలు గ్రామాల్లో వానాకాలం సీజన్ లో 14200 వేల ఎకరాల్లో పత్తి, 10 వేల ఎకరాల్లో వరి, 220 ఎకరాల్లో మొక్కజొన్న, 50 ఎకరాల్లో కంది, 300 ఎకరాల్లో కూరగాయలు సాగు చేశారు. మండలంలో ఎక్కువగా నల్ల రేగడి భూములు ఉండడం వల్ల ఇక్కడి రైతులు ప్రతి ఏటా ఎక్కువ సంఖ్యలో పత్తి సాగుకు మొగ్గుచూపుతారు. తిగుల్, అలిరాజ్ పేట, గొల్లపల్లి, మునిగడప, చాట్లపల్లి, వట్టిపల్లి, ఇటిక్యాల, బిజివెంకటాపూర్, జగదేవపూర్ తదితర గ్రామాల్లో రైతులు పత్తి సాగును ఎక్కువగా చేశారు. కాగా ఈ సారి వానాకాలంలో భారీ వర్షాలు కురవడం వల్ల పంటల్లో వర్షం నీరు నిలిచి పంటలు ఎర్రబడడంతో పాటు వైరస్ బారిన పడి పంటలన్నీ నల్లబడ్డాయి. మొక్కకు కింద భాగం పత్తి కాయలన్నీ నల్లబడి మురికి పోయాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎర్ర నెలలో కొంతవరకు బాగున్నా ప్రస్తుతం అవీ కూడా ఎర్రబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి సగటున పెట్టుబడి రూ. ముఫై వేల నుండి యాబై వేల వరకు ఖర్చు అయిందని, ప్రస్తుతం పత్తి పంటలను చూస్తే కూలీలు, పెట్టుబడి ఖర్చు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎకరానికి ఐదారు క్వింటాళ్ల పత్తి కూడా వచ్చేటట్టు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరి దారుణంగా తయారు అయింది. ఎకరానికి రూ. పది వేల నుండి పదివేల వరకు కౌలు చెల్లించినట్లు కౌలు రైతులు చెబుతున్నారు. ఓ వైపు కౌలు, మరోవైపు పెట్టుబడి కలిసి తడిసి మోపెడు అయ్యాయని ఆవేదన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రైతులను కౌలు రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.పెట్టుబడి వచ్చేటట్లు లేదు..రైతు సత్యం, తిమ్మాపూర్. నాకున్న ఎకరంలో పత్తి సాగు చేసిన. మొత్తం పంటకు పెట్టుబడి సుమారు నలుబై వేలకు పైగా అయింది. అధిక వర్షాలకు, వైరస్ కు ప్రస్తుతం పత్తి పంట ఎర్రబడి ఎకరానికి ఐదు క్వింటాళ్ల పత్తి కూడా వచ్చేటట్లు లేదు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆదుకోవాలి.

# సిసిఐ కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

## సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి బిక్షపతి

**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 11 :** సిసిఐ కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఐ మండల కార్యదర్శి బెల్దె బిక్షపతి గౌడ్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి పంట ప్రస్తుతం చేతికి అందుతుందని చెప్పారు. పత్తి ఏరిన రైతులు సీసీఐ కేంద్రాలు లేకా దళారులను ఆశ్రయించి మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్లో పత్తి క్వింటాళ్ల రూ. 5 వేల వరకే పలుకుతుందని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సీసీఐ కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఆకాల వర్షాలు కురవడం, యూరియా సరైన సమయంలో అందక పత్తి పంటలు ఎదగలేదని దీంతో పత్తి రైతులకు నష్టం జరిగిందని వివరించారు. ప్రస్తుతం పంటలను చూస్తే ఎకరానికి నాలుగైదు క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాళ్లు పత్తికి మద్దతు ధర రూ. 10వేలు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల నుండి పత్తి దళారుల చెంతకు చేరాక ముందే సీసీఐ కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. అలాగే నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.



# రోడ్డు పై గుంతలు.. ప్రమాదాలకు నిలయం



**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారం నుంచి జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పాతగూడూరు గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా ఉంది. మరో వైపు మూలమలుపు, దారి కనిపించకుండా చెట్లు ఉండటంతో వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు మార్గం ఇరు జిల్లాల వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ దారి నిత్యం ప్రమాదాలకు అడ్డగా మారిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# వి.ఎం.ఆర్ కాపు ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు

## అందజేసిన బిజెపి నాయకుడు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి




**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి గుండ్ల పోచంపల్లి పరిధిలో ఏర్పాటుచేసిన వంగవీటి మోహన్రంగా కాపు (వి. ఎం. ఆర్ కాపు) ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో పాలంకి రామకృష్ణ, జబర్దస్త్ అశోక్, గంధం నాని, లక్ష్మణ్ నాయుడు, ప్రసాద్ ,సురేష్, సాయన్న మహేష్, పాలవలస రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు

# మద్యం విక్రయంలో వ్యక్తి అరెస్టు!



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండల పరిధిలోని లద్దిగం పంచాయతీలో పోలీసులకు సమాచారం మేరకు ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ మణికంతేశ్వర్ రెడ్డి మరియు సిబ్బంది దాడి నిర్వహించి చౌడేపల్లి మండలం లద్దిగం గ్రామంలో తన ఇంటి ముందర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మద్యం అమ్ముతున్న నూర్ భాషా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతను వద్ద నుండి 24 (180 ml) క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది.

# ఆడపిల్లను ఆస్తిగా భావించండి

## అంగన్వాడి సూపర్వైజర్ రేవతి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆడపిల్లలను ఆస్తిగా భావించి భావించి గౌరవించాలని అంగన్వాడి సూపర్వైజర్ శనివారం కుప్పం బాదూరు బిసి బాలిక వసతి గృహంలో బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయిలో ఉంచాలన్నారు మహిళలు గౌరవించే కుటుంబం ఆర్థికంగా అన్ని విధాల అభివృద్ధి పథంలో ఉంటుందని తెలిపారు బాలికలు వ్యక్తిగత శుభ్రత గురించి వివరించారు బాల్య వివాహాలు సర్టరిత నేరమన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది ఉన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్'ను సందర్శించిన శీలం వేణు

- కోరుట్ల 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్'ను ప్రముఖ వ్యాపారవేత్త.. క్రియాశీల ప్రజాప్రతినిధి శీలం వేణు శనివారం సందర్శించారు.



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :**త్వరలో జరుగనున్న 'స్థానిక' సంస్థల ఎన్నికలు..42 శాతం రిజర్వేషన్లు.. ప్రభుత్వం..కోర్టు వ్యవహారాలు.. స్టే..పట్టణ.. గ్రామీణ రాజకీయాలు..పార్టీల ఎత్తుగడలు..ప్రస్తుత పరిస్థితుల గురించి ఆయన 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' మిత్రులతో చర్చించారు.అనంతరం జర్నలిస్టులు.. పత్రికలు..ప్రింట్.. డిజిటల్..ఎలక్ట్రానిక్ మీడియా.. సోషల్ మీడియా..వంటి పరిణామాలపై కూడా ముచ్చటించారు.సమాజంలో మార్పులకనుగుణంగా 'పాత్రికేయ వృత్తి'లోనూ అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయని శీలం వేణు అభిప్రాయపడ్డారు.వేగంగా విస్తరిస్తున్న 'మీడియా'కు.. అందులో పనిచేస్తున్న మీడియా సిబ్బందికి 'కొందరి'వల్ల సంస్థాగతంగా.. వ్యవస్థాగతంగా 'కొన్నిసార్లు' ఇబ్బందులు తప్పవని..వాటిని అధిగమిస్తూ 'నిజమైన జర్నలిజపు విలువలను' కాపాడుకుంటూ సమాజసేవ చేయాలని ఆకాంక్షించారు. పత్రికల్లో ఏదైనా వార్తలు రాసినపుడు.. అవతలివారి నుంచి ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని.. దీనికి ప్రెస్ క్లబ్' తరపున సంఘటితంగా పోరాడాలని మార్గదర్శనం చేశారు. ఐకమత్యంగా ఉండి ముందుకుసాగితే.. ఎలాంటి సమస్యలైనా పరిష్కార మవుతాయని శీలం వేణు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్, గౌరవ సలహాదారు రాధారపు నర్సయ్య, ఉపాధ్యక్షులు ముక్రమ్ మిర్జా,గిన్నెల శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు వనతడుపుల సంజీవ్, జాకీర్ హుస్సేన్, లతోపాటు జమీల్, యూసుఫ్, విఆర్ భార్గవ్, గణేష్,రఫీ, సుజాయిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాజాపూర్ గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ ప్రారంభం



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 11 :** ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించారు,ఈ పథకంలో మన నారాయణపేట జిల్లా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ..నారాయణపేట మండలం జాజాపూర్ రైతు వేదికలో నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో ఎంపీ శ్రీమతి డికె అరుణమ్మ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ గారు, రతంగ పాండు రెడ్డి గారు మరియు సీనియర్ నాయకులు,కార్యకర్త మిత్రులు,రైతు సోదరులతో కలిసి పాల్గొన్నరు.

# ధర్మపురి ధరణిని.. ధర్మ స్వరూపంతో నింపిన చాగంటి ప్రవచనం!

**మంత్రి అడ్లూరి, కలెక్టర్ సత్యప్రసాద్ ల హాజరు**

**భక్తులతో కిటకిటలాడిన శ్రీవారి మఠం ప్రాంగణం**

**జీవితంలో ధర్మం - భక్తి - సేవే నిజమైన ఆచరణ: చాగంటి**







**నేటి సాక్షి - ధర్మపురి/జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**ధర్మపురి శ్రీవారి మఠంలో చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనం ధార్మిక జ్యోతిని వెలిగించింది. మంత్రి అడ్లూరి, కలెక్టర్ సత్యప్రసాద్ పాల్గొనడంతో కార్యక్రమం విశేషంగా మారింది.

### ఆధ్యాత్మిక తరంగాలతో ఉప్పొంగిన ధర్మపురి

ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘం పరిసరాల్లో శ్రీవారి మఠం ప్రాంగణంలో శనివారం సాయంత్రం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఇచ్చిన ధార్మిక ఉపన్యాసం వినటానికి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఆయన రాకతో పట్టణమంతా భక్తి తరంగాలతో ప్రకంపించింది.

### ప్రత్యేక ఆకర్షణగా మంత్రి, కలెక్టర్ హాజరు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని కార్యక్రమానికి వన్నెతెచ్చారు.చాగంటి బోధలను శ్రద్ధగా ఆలకించిన వీరు 'ఇలాంటి ఆధ్యాత్మిక సభలు ప్రజల్లో మానవత్వాన్ని పెంచుతాయి'అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి ముందు భక్తులు దీపాలు వెలిగించి స్వాగతం పలికారు.

### చాగంటి బోధలతో తేలికైన మనసులు

'ధర్మం అనేది పూజలలో కాదు, మన ప్రవర్తనలో ఉండాలి. మంచి మాట మాట్లాడటం, సాయం చేయడం ..ఇవే నిజమైన పూజలు' అని చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన శాస్త్రోక్త ఉదాహరణలతో, సరళమైన భాషలో జీవిత విలువలను వివరించారు. ప్రజలు మంత్ర ముగ్ధులై వినిపించారు.ప్రవచనాంతరం భక్తులు చాగంటి గారిని దర్శించి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమం ధర్మపురి చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచింది.

# 12న హైదరాబాద్ లో లంబాడి జెఏసి సదస్సు



**భవిష్యత్తు కార్యక్రమం రూపకల్పన.**

**నేటి సాక్షి హనుమకొండ జిల్లా అక్టోబర్ 11 న్యూస్ :** ఈ రోజు హన్మకొండలో హెూటల్ కాకతీయలో ఎల్.జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జైసింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ లంబాడి జాతి ఒక పెను సవాల్ ను ఎదుర్కొంటున్నది, గట్టెక్కించాల్సిన బాధ్యత ప్రతి లంబాడి బిడ్డ పైన ఉంది. దానికిగాను రాజకీయాలకు అతీతమైన ఒక బలమైన లంబాడీ ప్రజా ఉద్యమం అవసరం. రాబోయే తరాల కోసం, మన బిడ్డల భవిష్యత్తు కోసం ఒక శాశ్వత పరిష్కారాన్ని చూపించవలసిన అవసరం ఉంది. అందుకోసమే ఈ నెల 12 న తేదీ(ఆదివారం) రోజున ఉదయం 11 గంటల నుండి బిసి భవన్ కోటి హైదరాబాద్‌లి లో లంబాడీల అస్తిత్వం, ఐక్యత, ఎస్టీ రిజర్వేషన్స్ అనే అంశం పై ఎల్. జెఏసి (లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నాము. కావున విద్యావంతులు, మేధావులు, వివిధ లంబాడి సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామిక వాదులు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల ఎల్.జెఏసి నాయకులు హాజరై తమ నిర్మాణాత్మకమైన సూచనలు, విలువైన సలహాలు లంబాడి జాతికి అందించి ఒక శాశ్వత పరిష్కారంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎల్ జేఏసీ సమన్వయకర్తలు జైసింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్, మాట్లాడినారు మరియు ఎల్. జేఏసీ నాయకులు భానోత్ నవీన్ నాయక్, భూక్య మోతిలాల్ నాయక్, లావుడియా రాజు నాయక్,అజ్మీర వెంకట్ నాయక్, నువ్వునావత్ జవహర్లాల్ నాయక్, లకావత్ కరుణాకర్ నాయక్, పోరిక ఉదయ్ సింగ్, పోరిక ఈశ్వర్ సింగ్ నాయక్, పోరిక గులాబ్ సింగ్, సుధాకర్ నాయక్, లావుడియా శ్రీను నాయక్, భూక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో సౌకర్యాల కోసం ఎంఐఎం పార్టీ రాస్తారోకో

- కోరుట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాల కోసం ఎంఐఎం పార్టీ రాస్తారోకో!
- డాక్టర్లు, సిబ్బంది, ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలంటూ ఆందోళన



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తగిన సదు-పాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంఐఎం పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.ఏ. రఫీ నాయకత్వంలో కార్యకర్తలు ఆసుపత్రి ఎదుట రాస్తారోకో ధర్నా చేపట్టారు. ఆసుపత్రిలో డాక్టర్లు, నిపుణులు, సిబ్బంది మరియు ఆధునిక పరికరాలు లేకపోవడంతో అత్యవసర సమయంలో ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని వారు తెలిపారు.

### అత్యవసర చికిత్సలో లోపాలు

ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక సౌకర్యాలే లేకపోవడం ఆందోళనకరమని కార్యకర్తలు పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన వారు, గర్భిణీలు, మరియు ఇతర అత్యవసర రోగులు సరైన చికిత్స లేక ఇతర పట్టణాలకు తరలించాల్సి వస్తుందని వివరించారు. వైద్య సిబ్బంది కొరతతో పాటు, జనరల్ సర్జన్ మరియు క్రిటికల్ కేర్ డాక్టర్ల లేమి వల్ల చికిత్సలో ఆలస్యం జరుగుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.


### ఆర్డీఓకు వినతిపత్రం సమర్పణ

అనంతరం కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు కోరుట్ల ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. కోరుట్ల ఏరియా హాస్పిటల్‌లో తక్షణమే పూర్తి స్థాయి వైద్య సిబ్బంది నియామకం చేయడంతో పాటు ఆధునిక వైద్య పరికరాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. 'కోరుట్ల ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామ'ని ఎంఐఎం నాయకులు హెచ్చరించారు.

# ప్రజల ఆశలను నెరవేర్చగల ఏకైక శక్తి కాంగ్రెస్

- కాంగ్రెస్ పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం "సంఘటన్ శ్రీజన్ అభియాన్" ప్రధాన ఉద్దేశం:ఏఐసీసీ అబ్జర్వర్ నరేష్ కుమార్
- ప్రజల ఆశలను నెరవేర్చగల ఏకైక శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉంది: టీపీసీసీ ఉపాధ్యాయులు ఆత్రం సుగుణక్క



**నేటి సాక్షి.ఆసిఫాబాద్:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ "సంఘటన్ శ్రీజన్ అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ నరేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆ త్రం సుగుణక్క శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్న ఈ సమావేశంలో అబ్జర్వర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ..జిల్లా కాంగ్రెస్ కమిటీలను మరింత సమ-ర్థవంతంగా, బాధ్యతాయుతంగా తీర్చిదిద్దడం, కార్య కర్తలతో సమన్వయం పెంచడం, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. నాయకత్వ మార్పుతో పాటు ప్రతి కార్యకర్తకు బాధ్యతాభారాన్ని పెంపొందించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. తర్వాత టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ..పార్టీ ఆలోచనలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు, మహిళలకు మరింత అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలను నెరవేర్చగల ఏకైక శక్తిగా ఉన్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ఆర్గనైజర్ లు పులి అనిల్ కుమార్, అదువాల జ్యోతి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ దండే విట్టల్, డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుపలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆత్రం సుగుణక్క క్యాంపు కార్యాలయం, ఉ ట్నూర్